మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 282 విశాఖపట్నం, 31 ఆగస్టు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల సమస్యల పరిష్కారానికి కేంద్రం సహకరిస్తుంది




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏపీలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై బీజేపీ ఒక రూట్ మ్యాప్ సిద్ధం చేసిందన్నారు బీజేపీ ఎంపీ జీవిఎల్ నరసింహారావు. విభజనకు ముందు ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు ఒక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సమస్యలకు కేంద్రం సహకరిస్తుందన్నారు. రెండు రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉంటే ఎలాంటి సమస్య అయిన పరిష్కారం అవుతుందన్నారు. 2019 నుంచి రెండు రాష్ట్ర ముఖ్యమంత్రులు ఎన్ని సార్లు రాష్ట్ర సమస్యల పైన చర్చించారని అన్నారు. కేంద్ర విద్యుత్ శాఖా మంత్రి కి సీఎం జగన్ తెలంగాణా ఇవ్వాల్సిన బకాయిలు ఇప్పించాలలని లెటర్ ఇచ్చారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందించి తెలంగాణ ప్రభుత్వానికి లేఖ ద్వారా బకాయిలు చెల్లించాలని తెలియచేశారన్నారు. తెలంగాణ బకాయిలు కేంద్రం ఇప్పిస్తుంది కదా సీఎం జగన్ ఇప్పుడు బీజేపీ అనుకులంగా తెలంగాణలో ఉన్న సెటిలర్స్ కి బీజేపీ కి ఓటు వేయమని చెప్పగలరా అని ప్రశ్నించారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే జగన్ , 3వ సంవత్సరంలో కూడా రైతు ఆత్మహత్యల్లో ఏపీ మొదటి స్థానంలో ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఆసంఘటిత కార్మికులకు గుర్తింపు కార్డ్స్ ఇచ్చామన్నారు.

కానీ ఏపీలో అసంఘటిత కార్మికులకు చాలా మందికి గుర్తింపు కార్డ్స్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందన్నారు. వైజాగ్ 2030 అనే విజన్ ద్వారా బీజేపీ విశాఖ అభివృద్ధి ఎలా చేస్తామో ప్రజలకు వివరిస్తామని తెలిపారు. విద్యా, వైద్యం, డిఫెన్స్, ఐటీ, పర్యావరణం, పర్యాటకం, పరిశ్రమలల్లో, మౌలిక సదుపాయల్లో ఎలా ముందుకు వెళ్ళాలో ఒక డాక్యుమెంట్ తయారు చేస్తామన్నారు. విశాఖ సాఫ్ట్ వేర్ రంగంలో పెద్దగా అభివృద్ధి చెందలేదని, రాబోయే రోజుల్లో విశాఖను సాఫ్ట్ వేర్ రంగానికి ఒక హబ్ గా చేస్తామన్నారు. విశాఖ లో కేంద్ర ప్రభుత్వ పాత్ర ప్రధాన పాత్ర వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వ పాత్ర నామమాత్రమేనన్నారు. విశాఖ లో ప్రధాన సమస్య 22A దాని పై బీజేపీ రాబోయే రోజుల్లో ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో బీజేపీ నాయకులు పోటీ చేస్తారని తెలిపారు.

ఏపీ బీజేపీ కి ఒక దిశా నిర్దేశం ఉంది, పొత్తులు విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి చొరవ, ప్రతిపాదనలు లేకపోవడం వలన ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులు ముందుకు సాగడం

(మిగతా 2లో)

## సీఎం వైఎస్ జగన్‌తో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రతినిధుల భేటీ



**అమరావతి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ప్రతినిధులు సీఎం క్యాంప్ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, అవకాశాలపై సీఎం వైఎస్ జగన్‌తో చర్చించారు. అలాగే.. రక్షణ వైమానిక రంగంలో తయారీ, నిర్వహణ తదితర అంశాల్లో పెట్టుబడులు, అవకాశాలపై చర్చించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ కార్పొరేట్ ఎఫైర్స్, రెగ్యులేటరీ హెడ్ జే. శ్రీధర్, టాటా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ హెడ్ మసూద్ హుస్సేనీ ఉన్నారు.

ఈ సందర్భంగా.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అంశంలో ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా తాము సిద్దంగా ఉన్నామని హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. రాష్ట్రంలో పారిశ్రామికంగా అనుసరిస్తున్న పారదర్శక విధానాలను వివరించారు. సుశిక్షితులైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాల్ వలవెన్, ఏపీఈడీబీ సీఈవో జవ్వాది సుబ్రహ్మణ్యం, సీఎంవో అధికారులు పాల్గొన్నారు.

## మూడు జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన ఉపముఖ్య మంత్రి మరియు పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మూడు జిల్లాల కలెక్టర్లు , ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ హాలు నందు నిర్వహించారు. సమావేశంలో విద్య, వైద్యారోగ్య, జల జీవన్ మిషన్, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా చేపట్టిన పనులు వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలు, నీటి పథకాల నిర్వహణ మొదలగు అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా ఉపముఖ్య మంత్రి మరియు పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ పేదవారందరికీ వైద్యం అందుబాటులో వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందించాలని, అందులో భాగంగా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ఆసుపత్రుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. పాము, కుక్క కాటుకు సంబంధించిన ఇంజక్షన్ లు ప్రతి పి.హెచ్.సి కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకు ఆదేశించారు. ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సభ్యుల సలహాలననుసరించి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి వివిధ శాఖల ద్వారా చేపట్టే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తున్నామన్నారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జె.సుభద్ర మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాధాన్యత భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు తరుచూ ప్రభుత్వ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వెంటనే జిల్లా కలెక్టర్ కు, డిఈఓ కు ఫిర్యాదు చేయాలన్నారు.

జిల్లా కలెక్టరు డా.ఏ.మల్లికార్జున మాట్లాడుతూ కేజి హెచ్ లో పోస్టు మార్టమ్ కొత్త యూనిట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాత్రి సమయంలో కుడా పోస్టు మార్టమ్ విదుల నిర్వహించేలా సిబ్బందిని నియమించామని తెలిపారు. కేజి హెచ్ లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

(మిగతా 2లో)

## బీజేపీ శాసనమండలి కమిటీ

**విజయవాడ:** శాసనమండలి ఎన్నికల కమిటీని నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు శాసనమండలి సభ్యుల ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయం. శాశన మండలి ఎన్నికలకు రాష్ట్ర ఇంఛార్జిగా ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి ని నియమించిన సోమూవీర్రాజు. ఎన్నికలకు సంబంధించి ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో ఇంఛార్జిని నియమించిన సోమూవీర్రాజు. పైడి వేణుగోపాల్ (ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు). కందుకూరి సత్య నారాయణ ( ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు). నర్సింగరావు రావు( బ్రహ్మం)- (ఉమ్మడి కడప,కర్నూలు, అనంతపురం జిల్లాలు) లను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు.

## నగరాభివృద్ధికి జర్నలిస్టుల సహకారం




**సీతమ్మధార, (విశాఖ సమాచారమ్):** మహావిశాఖ నగరాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమని, వారి సహకారంతోనే నగరాభివృద్ధి పూర్తి స్థాయిలో సాధ్యపడుతుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి అన్నారు. మంగళవారం ఇక్కడ సీతమ్మధార వీజెఎఫ్ వినోద వేదికలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వినాయక ప్రతిమలు, వ్రతకల్ప పుస్తకాలు, పూలు, పండ్ల మొక్కలను అతిథులు చేతులు మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఎంవీవీ, మేయర్ లు మాట్లాడుతూ నగరంలో ప్రతీ ఒక్కరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు పాడుపడాలని సూచించారు. అంతేకాకుండా ప్లాస్టిక్ నియంత్రణకు జీవీఎంసీ తీసుకుంటున్న చర్యలను వీరు తెలియజేశారు. ప్రధమ పూజితుడు గణనాధుడని కాబట్టి ప్రతీ ఒక్కరూ ఆ వినాయకుడిని తమ శక్తి కొలది పూజించి స్వామి కరుణా కటాక్షాలు పొందాలని వీరు ఆకాంక్షించారు. గౌరవ అతిధిగా హాజరైన సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ అన్ని పండుగల్లోనూ జర్నలిస్టులతో కలిసి పాల్గొనడం సంతోషం కలిగిస్తుందన్నారు. సభ్యుల సంక్షేమానికి వీజెఎఫ్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. జర్నలిస్టుల సహకారం మరుపురానిదని వారి వల్లే సమాజ ప్రగతి సాధ్యమన్నారు. స్వాతి ప్రమోటర్స్ అధినేత మేడ పాటి కృష్ణారెడ్డి మాట్లడుతూ ఈ యేడాది తెలుగు రాష్ట్రాలలో లక్ష వినాయక విగ్రహం లు పంపిణి చేస్తున్నామన్నారు.. గత కొంత కాలంగా సభ్యుల సంక్షేమానికి విజేఎఫ్ చేస్తున్న సేవలు అభినందనేయమన్నరు.. సమావేశానికి అధ్యక్షత వహించిన ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్య, వైద్యంతో పాటు పండుగలు, క్రీడల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందరికి ఆదిదేవుడి ఆశీస్సులు లభించాలని వీలైనంత త్వరలోనే వినోద వేదికను ఆదునీకరించి లిఫ్ట్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ కుమార్, ఆర్ డిడి మణిరామ్ తో పాటు వీజెఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, దాడి రవికుమార్, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజుపట్నాయక్, కోశాధికారి పి.ఎన్.మూర్తి, కార్యక్రమంలో విజేఎఫ్ ఉపాధ్యక్షులు టి నానాజీ, కోశాధికారి పి.ఎన్మూర్తి, ఎగ్జిక్యూటివ్ ప్రతినిధులు, ఇరోతి ఈశ్వరరావు,

(మిగతా 2లో)

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వినాయక ప్రతిమల నిమజ్జనంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బీచ్ రోడ్డులోని నిమజ్జన ప్రదేశాలైన నేవల్ కోస్టల్ బ్యాటరీ, పెద్ద జాలారి పేట, జోడుగుళ్లపాలెం, సాగర్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్దేశించిన ప్రాంతాలలోనే నిమజ్జనా కార్యక్రమాలు జరిగేలా చూడాలని, నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన సమయంలో భక్తులకు, సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ దీపాలు, త్రాగునీరు, హెచ్చరిక బోర్డులు, లౌడ్ స్పీకర్లు, బారికేడ్లు, గజఈత గాళ్ల తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.

భక్తులు నిమజ్జనానికి వినాయక

(మిగతా 2లో)

## ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల



**తాడేపల్లి :** ఏపీలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయి. ఫలితాల వివరాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి ఎం.వి. శేషగిరిబాబు వెల్లడించారు. మొదటి, రెండో సంవత్సర అడ్వాన్స్ డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో మొత్తం 1,28,705 మంది ఉత్తీర్ణత సాధించారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్ కు సెప్టెంబర్ 10లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఏపీ ఇంటర్మీడియట్ బోర్డు ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి ఎం.వి.శేషగిరిబాబు ఇవాళ విడుదల చేశారు. గుంటూరు జిల్లా తాడేపల్లి ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యాలయంలో మంగళవారం సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విడుదల చేశారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్ కు సంబంధించిన దరఖాస్తులను సెప్టెంబర్ 10వ తేదీ వరకూ స్వీకరిస్తామని చెప్పారు. సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన మార్కుల మెమోలు అధికారిక వెబ్ సైట్ లో పొందుపరుస్తామని ఆయన తెలిపారు.

ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సర ఫలితాల్లో జనరల్ లో 35 శాతం, ఒకేషనల్ లో 42 శాతం ఉత్తీర్ణత సాధించారని శేషగిరి బాబు వెల్లడించారు. ద్వితీయ సంవత్సర ఫలితాల్లో జనరల్ లో 33 శాతం, ఒకేషనల్ లో 46 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ-2022 పరీక్షలను ఆగస్టు 3వ తేది నుండి 12వ తేది వరకూ నిర్వహించగా, 13వ తేదీ నుండి 26 తేదీ వరకూ స్పాట్ వాల్యూయేషన్ జరిపామన్నారు. ఈ పరీక్షలకు జనరల్ లో 3,28,831 మంది, ఒకేషనల్ లో 37,712 మంది మొత్తం 3,66,543 మంది హాజరయ్యారని తెలిపారు. జనరల్ మొదటి సంవత్సర విద్యార్థులు 1,76,942 మంది హాజరుకాగా 61,410 మంది ఉత్తీర్ణత సాధించగా, రెండవ సంవత్సరానికి 1,51,889 మంది పరీక్షలకు హాజరుకాగా 50,691 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

అలాగే ఒకేషనల్ మొదటి సంవత్సర విద్యార్థులు 18,399 మంది హాజరుకాగా 7,680 మంది ఉత్తీర్ణత సాధించగా, రెండవ సంవత్సరంలో 19,313 మంది హాజరుకాగా 8,924 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొదటి సంవత్సర ఇంప్రూవ్ మెంట్ కోసం 1,47,164 మంది విద్యార్థులు హాజరుకాగా వారిలో 1,28,573 మంది మెరుగైన ఫలితాలను సాధించారని శేషగిరి బాబు తెలిపారు.

ఇంటర్ మీడియట్ అడ్వాన్సడ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల కోసం www.bie.ap.gov.in, http://examresults.ap.nic.in వెబ్ సైట్లనందు పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఇంటర్ బోర్డు అధికారులు ప్రభాకర రెడ్డి, గౌడ్, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## 8 కోట్ల విలువైన విదేశీ సిగరెట్లు స్వాధీనం



**విజయవాడ, (పీఐబీ):** విజయవాడ కస్టమ్స్ అధికారులు తమిళనాడు నుండి విజయవాడ మీదుగా వెళ్తున్న రెండు లారీలను తనిఖీ చేసి అందులో 80 లక్షల 40వేల పారిశ్ బ్రాండ్ విదేశీ సిగరెట్లను కనుగొని వాటిని స్వాధీనం చేసుకున్నారు. 804 పెట్టెల్లో ఉన్న ఈ సిగరెట్ల విలువ సుమారు 8 కోట్లు ఉంటుందని కస్టమ్స్ కమిషనర్ కె.ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లారీలు పాట్నాలో బయల్దేరి విజయవాడకు చేరుకున్నాయని వాటిలో సరుకు ఏముందో తమకు తెలియదని లారీ డ్రైవర్లు తెలిపారు. బుకింగ్ ఏజెంట్

(మిగతా 2లో)



వినాయక చవితి శుభాకాంక్షలు
పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు
వినాయక చవితి శుభాకాంక్షలు.
చవితి పండగ సందర్భంగా నేడు (బుధవారం)
మా కార్యాలయమునకు సెలవు. పునర్దర్శనం శుక్రవారం.
ఇట్లు: మేనేజర్

## (మొదటి పేజీ తరువాయిలు)

### రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల సమస్యల పరిష్కారానికి కేంద్రం సహకరిస్తుంది

లేదన్నారు. ఉత్తరాంధ్ర వైసీపీ నాయకులకు ప్రాజెక్ట్ లు అవ్వాలి అని చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ఆర్థికమంత్రి కి సీఎం జగన్ తో ఒక లేఖ ఇప్పించాలన్నారు.

### మూడు జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ద్వారా తనిఖీ చేసిన తరువాత తలెత్తిన సమస్యలు వెంటనే పరిష్కరించటానికి ప్రభుత్వం ప్రతి సచివాలయానికి 20లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్రాగు నీరు, రోడ్లు, కాలువలు వంటి అధిక ప్రాధాన్యత గల పనులకు వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎం.పి.టి.సి, జెడ్.పి.టి.సి.సభ్యుల నుండి వివిధ అంశాలపై వారి సలహాలు, సూచనలు స్వీకరించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో డాక్టర్ల నియామకం, పి.హెచ్.సి ల ఏర్పాటు, తాగునీటి ఇబ్బందులు మొదలైన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని మంత్రులు బూడి ముత్యాలనాయుడు అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ పఠాన్ శెట్టి, అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాస్, శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాస్ రావు, భాగ్య లక్ష్మి, కన్నబాబు, చెట్టి ఫాల్గుణ, యం.ఎల్.సి.లు వరుదు కళ్యాణి, వంశీ కృష్ణ యాదవ్, పి.వి.ఎన్ మాధవ్, ఎం.పి.టి.సి.లు, జెడ్.పి.టి.సి.లు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సహకారంతోనే నగరాభివృద్ధి

ఎమ్మెస్సార్ ప్రసాద్, పి వరలక్ష్మి, దివాకర్ రావు, డి.గిరిబాయి, డేవిడ్ రాజ్, శేఖర మంత్రి, గయాజుద్దీన్, సనపల మాధవ్ తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ దియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు వినాయక ప్రతిమల పంపిణీ కొనసాగింది.

పలువురు సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

### నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జివిఎంసి కమిషనర్

ప్రతిమలతోపాటు వెంట తీసుకుని వచ్చే పువ్వులు, పత్తిరి లు మొదలైనవి నిమజ్జనం జరిగే ప్రాంతంలో ఒడ్డున ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కర్రల తొట్టిలో వేసిన తదుపరి స్వామిని మాత్రమే నిమజ్జనం చేయాలని సూచించారు. నిమజ్జన సమయంలో ప్రజలు, పోలీసులు, జివిఎంసి అధికారుల సూచనలు తూ. చా. తప్పకుండా పాటించి, ఎటువంటి ప్రమాదాలకు లోనవకుండా ఉంటూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించవలసిందిగా కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజినీర్ కృష్ణారావు, ఎఎంఓహెచ్ లు డాక్టర్ కిషోర్, డాక్టర్ సునీల్, కార్యనిర్వాహక ఇంజనీర్లు డి వెంకట రమణ, శ్రీనివాస్, డి ఇ వంశీ, ఇతర జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 8 కోట్ల విలువైన విదేశీ సిగరెట్లు స్వాధీనం

ఆదేశానుసారం తాము పాట్నా నుండి విజయవాడకు సరుకును తీసుకువచ్చామని వారు తెలుపగా విదేశీ సిగరెట్ల వ్యవహారం ఇతరుల ద్వారా తెలుసుకొని తాము లారీలను పట్టుకుని సరుకు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

## వ్యవసాయ పరిరక్షణకు స్మార్ట్ మీటర్లు దోహదం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్లు రైతులకు నూటికి నూరుపాళ్ళు ఒక వరం వంటివని ఏ పి ఈ పి డి సి ఎల్ పర్యవేక్షక ఇంజనీర్ ఎల్ మహేంద్రనాథ్ తెలిపారు.రైతులకు 9 గంటలు నిరంతరాయం గావిద్యుత్తు అందని పక్షంలో లోపాలు కనిపెట్టి కింద స్థాయి ఉద్యోగులకు జవాబితనం పెంచవచ్చు అన్నారు. వ్యవసాయాన్ని పరిరక్షించుకునేందుకు స్మార్ట్ మీటర్లు ఎంతో దోహదపడతాయన్నారు. వోల్టేజ్ హెచ్చుతగ్గులను తెలుసుకోవచ్చని వ్యవసాయ రంగం పురోగతికి ఈ మీటర్లు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు

## కాకినాడ జిల్లా రెడ్‌క్రాస్ సర్వసభ్య సమావేశం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** నిబద్ధత, అంకితభావంతో కాకినాడ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సమాజానికి విశేష సేవలు అందిస్తోందని కాకినాడ జిల్లా కలెక్టరు, జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు డా. కృతికా శుక్లా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ లో కాకినాడ జిల్లా రెడ్ క్రాస్ సంస్థ సర్వసభ్య సమావేశం జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ కోశాధికారి సీహెచ్ వెంకటేశ్వర రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎం.ప్రకాష్ బాబు పరిశీలకులుగా హాజరయ్యారు. తొలుత ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనాంట్ చిత్రపటానికి కలెక్టర్, చైర్మన్ వై.డి.రామారావు, ఇతర ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదిక, ఆదాయ, వ్యయాల నివేదికను రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి.రామారావు సభ ముందు ఉంచగా సభ్యులు అంతా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. తదుపరి రెడ్ క్రాస్ కాకినాడ జిల్లా శాఖకు సంబంధించి వరుసగా మూడవసారి చైర్మన్ గా వై.డి. రామారావు, వైస్ చైర్మన్ గా నల్లమిల్లి సుగుణ, కోశాధికారిగా జి. శివరామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా బాదం బాలకృష్ణ, పైడా భావన ప్రసాద్, ఎ.ఎ.ఎస్.శాస్త్రీ, ఎన్.వి.వి.ఆర్.కె. ప్రసాద్ బాబు, ఎస్.వి.ఎం.చంద్రశేఖర్, ఎన్. భానుమతి, ఎం.విశ్వేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, రాష్ట్ర కార్యవర్గానికి జె.మహేష్ బాబును ప్రతినిధిగా ఎంపిక చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లా కార్యవర్గంలోకి వైస్ చైర్మన్ నల్లమిల్లి సుగుణ, కార్యవర్గ సభ్యునిగా మంజులూరి విశ్వేశ్వరరావులను నూతనంగా తీసుకున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టరు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డా.కృతికా శుక్లా మాట్లాడుతూ కాకినాడ జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాలో ఉన్న రెడ్ క్రాస్ సంస్థ కార్యకలాపాలను పరిశీలించడం జరిగిందని ప్రధానంగా వాత్సల్య వృద్ధాశ్రమం, యోగా కేంద్రం, వికలాంగుల బాలుర, అంధుల బాలుర, బాలికల పాఠశాల, తలసేమియా కేంద్రం, బ్లడ్ బ్యాంకు వంటి వాటితో సేవా కార్యక్రమాలను నిబద్ధత, అంకితభావంతో సమాజానికి విశేషమైన సేవలు అందిస్తుందని కలెక్టరు తెలిపారు. ఈ సేవలకు గుర్తుగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అనేక పురస్కారాలతో పాటు రెడ్ క్రాస్ జిల్లా సంస్థ చైర్మన్ వై డి రామారావు జాతీయస్థాయి రాష్ట్రపతి బంగారు పురస్కారాన్ని కూడా అందుకోవడం అభినందనీయమన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలియజేస్తూ ఏదైనా ఒక సేవా కార్యక్రమాన్ని ఎంచుకుని వాటి అభివృద్ధికి తమ వంతు కృషిచేయాలని ఆమె సూచించారు. తదుపరి వార్షిక సమావేశంలో ఈ విషయాలను నివేదిక రూపంలో పొందుపరచాలని కలెక్టర్ సభ్యులకు సూచించారు.

కాకినాడ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వైడి.రామారావు మాట్లాడుతూ జిల్లాలోని దాతలు సమకూర్చిన నిధులతో వృద్ధాశ్రమాన్ని రూ.1.30 కోట్లతో నిర్మాణం చేశామన్నారు. అదేవిధంగా వికలాంగుల బాలుర, బాలికల పాఠశాలను ఆధునీకరించడం జరిగిందని త్వరలోనే తలసీమియా, యోగా కేంద్రాలు ఆధునీకరణ చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత రెండు సంవత్సరాలలో కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లు, బ్లడ్ బ్యాంకు నుంచి సుమారుగా 9,205 యూనిట్లు బ్లడ్ సరఫరా చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా సింగల్ డోనర్ ప్లేట్లెట్స్ కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిసారిగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని, కోవిడ్ సమయంలో కూడా 2,356 మందికి ప్రథమ చికిత్సలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మరోసారి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గా అవకాశం కల్పించిన కాకినాడ జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లాకు వై.డి.రామారావు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి కె.శివకుమార్, జిల్లా పాటర్న్, జీవితకాల సభ్యులు పాల్గొన్నారు.

## తణుకులో టిడ్కో గృహాలు త్వరలోనే సంసిద్ధం: జమ్మాన



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** తణుకు నిడదవోలు కొవ్వూరు టిడ్కో గృహాల ప్రవేశలకు సిద్ధం చేస్తున్నామని ఏ.పి.టిడ్కో ఛైర్మన్ .జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు. అధికారిక పర్యటనలలో భాగంగా రాష్ట్ర పౌర సరఫరా మంత్రి వర్యులు కారుమూరి నాగేశ్వరరావు ని తణుకు లో కలుసుకుని వారి నియోజకవర్గం లో టిడ్కో గృహాల నిర్మాణము లో ఉన్నటువంటి టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ యొక్క సత్వర పూర్తిపై సంభందిత కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితోనూ ఇంజనీరింగ్ సిబ్బందితోను మంత్రి తో కలిసి విపులముగా చర్చించడం జరిగింది.తదుపరి తణుకులో 912, నిడదవోలులో 1152 మరియు కొవ్వూరులో 480 మొత్తము మీద 2554 వై.యెస్.ఆర్ జగనన్న నగర్ జంత్రీ గృహసముదాయాలను టిడ్కో ఇంజనీర్లుతో కలసి అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది, తదుపరి మొత్తంగృహాలను పూర్తి స్థాయి సదుపాయాలతో డిసెంబర్ - 2022 నాటికి లబ్దిదారులకు అందించేవిధముగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను కోరడం జరిగింది.అదే విధముగా రాష్ట్రములో ఏ.పి.టిడ్కో ద్వారా నిర్మాణం చేపట్టినటు వంటి అన్ని పురపాలక సంఘాలలో పర్యావరణం పరిరక్షించే విధముగా అవలంభించే విధముగా బయో ఫెన్సింగ్ ను ఏర్పాటు చేస్తూ వన్ మిలియన్ మొక్కలు నాటి లబ్ధిదారులకు అందించే విధముగా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు తెలియజేయడం జరిగింది.అనంతరం నిర్మాణం లో ఉన్నటువంటి పై పట్టణాలలో గల గృహసముదాయాలను పరిశీలించిన తరువాత ప్రాజెక్ట్ త్వరితగతిన నిర్మాణం పూర్తిస్థాయిలో ఇళ్లను లబ్దిదారులకు అందజేత అనేటటువంటి విషయాలపై విలువైనటువంటి సూచనలను సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది. ఇండ్లతో పాటు మౌళిక సదుపాయలైన వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, గ్రీనరీ ఎలెక్ట్రిఫికేషన్ మురుగు కాలువలు ఏర్పాటు చేస్తూ చక్కటి పర్యావరణములో ఇళ్ళు అందజేసే విధముగా కార్యాచరణను రూపొందించాలని అధికారులకు తెలపడమైనది. అనంతరం టిడ్కో హౌసింగ్ లబ్దిదారులకు బ్యాంకుల ద్వారా ఋణసదుపాయం కల్పించే విషయంలో మెప్మా డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ టిడ్కో సి.ఎల్.టి.సి అందరూ సమనవ్యయము చేసుకొంటూ లబ్దిదారులకు ఋణమంజూరులో తమ వంతు కృషి చేయాలని కోరడమైనది. తెలిపిన ఈ కార్యక్రమములో ఆయా పురపాలకసంఘం ల కమీషనర్ లు మునిసిపల్ ఛైర్పర్సన్ లు టిడ్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాసరావు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్.శ్రీ.స్వామి నాయుడు , డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి.నాగేశ్వరి , సంభందిత యూ.ల్.బి.ల సి.ఎల్.టి.సిలు, అసిస్టెంట్ ఇంజనీర్స్ కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## మొబైల్ లాకర్ (కథ)

ఆఫీస్ పని మీద పొద్దున్నే హైద్రాబాద్ వచ్చాను.ఒక రోజులొనే పని అయిపోతే, సాయంత్రమే బయలు దేరి వెళ్లి పోవచ్చు అనుకున్నాను. కానీ ఒక రోజులో అయ్యేలాగా లేదు మరి. ఏదైనా Lodge లో రూమ్ బుక్ చెయ్య మని చెప్పాను మా ఆఫీస్ వాళ్ళకి వాళ్లు అదే పనిలో ఉన్నారు.

ఈ లోగా నా బాల్య మిత్రుడు మూర్తి కి ఫోన్ చేసాను. వాడు చాలా సంతోషించాడు. కుశల ప్రశ్నలు అయ్యాక అడిగాడు నేను ఎక్కడ %ర్ఖుఎ% చేస్తున్నాను అని. నేను చెప్పాను మా వాళ్లు రూమ్ బుక్ చేస్తున్నారు అని.

మా వాడికి కోపం వచ్చింది, వాళ్ళ ఇంటికి రాకుండా, ఎక్కడో ఓ lodge రూమ్ లో ఉండ వలసిన అవసరం ఏమిటి అని నన్ను తిట్టి, వాళ్ళ ఇంటికే రమ్మన్నాడు. నేను సరే అని వాళ్ల ఇంటికే బయలు దేరాను, మా ఆఫీస్ వాళ్లకు రూమ్ బుక్ చేయ వద్దు అని చెప్పి.

నేను వాళ్ల ఇంటికి ఒక అరగంటలో చేరుకున్నాను.

అప్పటికి మా మూర్తి ఇంటికి రాలేదు. వాడి శ్రీమతి నన్ను అన్నయ్య గారు అని పిలుస్తుంది ఎంతో ఆప్యాయంగా. చల్లటి మంచి నీళ్లు, వేడి కాఫీ ఇచ్చింది. కుశల ప్రశ్నలు అడుగుతూ ఉంటే తెలిసింది, వాళ్ల అత్త గారు, అంటే, మా మూర్తి గాడి అమ్మగారు ఇక్కడే ఉంటున్నారు అని. నాకు చాలా సంతోషం అనిపించింది, వెంటనే ఆవిడ ఉండే రూమ్ లో కి వెళ్లి, ఆవిడకు నమస్కారం చేసాను. నేను ఆవిడ పడుకున్న మంచానికి దగ్గరలో ఉన్న కుర్చీలో కూర్చుని ,ఆవిడతో మాట్లాడుతో ఉన్నాను. ఈ లోగా మూర్తి కూడా వచ్చాడు ,వాడు కూడా ఆ గది లోకే వచ్చాడు సరాసరి.

వాడు నాతో మాట్లాడక ముందే, వాడి జేబు లోనుంచి మొబైల్ తీసి, వాళ్ల అమ్మ చేతిలో పెట్టాడు. మేము ఇద్దరం మాట్లాడు కుంటున్నాము, కాఫీ తాగుతూ, నేను రెండో సారి. ఇంతలో మూర్తి గాడి అబ్బాయి వచ్చాడు, ఆ అబ్బాయి ఎంటెక్ చేస్తున్నాడు, jntuలో.

అతను కూడా, మొబైల్ హ్యాండ్సెట్ తీసి మామ్మ చేతిలో పెట్టాడు. ఇంకో అయిదు నిముషాలు అయాక మూర్తి గాడి అమ్మాయి వచ్చింది, ఆ అమ్మాయి ఇంజనీరింగ్ చేస్తున్నది ట, ఆ అమ్మాయి కూడ వాలెట్ లోనుంచి మొబైల్ తీసి పెద్దావిడ చేతిలో పెట్టి, నన్ను పలకరించి వెళ్లి పోయింది.

నేను ఆశ్చర్య పోయి అడిగాను మూర్తిని, అందరూ మొబైల్స్ ఆ పెద్దవిడకి ఎందుకు ఇచ్చేస్తున్నారు అని.

అప్పుడు మెల్లగా నవ్వి చెప్పాడు మూర్తి 'ఒరే, ఇంటికి వచ్చాక కూడా అందరూ మొబైల్స్ పట్టుకుని, వాట్సాప్ లు, ఫేస్ బుక్లు చూసుకుంటూ ఉంటే, ఇది ఇల్లులా ఉండటంలేదు, ఒకళ్ళ సంగతలు వీరొకళ్లకు తెలియటం లేదు, అసలే బయట జీవితం యాంత్రికంగా ఉంటోంది, ఇంట్లో కూడా అలా ఉండ కూడదు అని, మా శ్రీమతి ఈ నిర్ణయం తీసుకుంది " అని ఏకధాటిగా చెప్పి వాళ్ళ ఆవిడను మెచ్చుకోలుగా చూసాడు.

"అవును అన్నయ్య గారు, పిల్లలు,ఆయన ఎపుడు వస్తారా, వాళ్ళతో కబుర్లు చెపుదాము అని నేను ఆశగా ఎదురు చూస్తూ వుంటే, వాళ్ళు మాత్రం మొబైల్స్ తో నే కాలం గడిపేస్తున్నారు, ఇంటికి వచ్చినా, అందుకే ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నాను, దానికి మా అత్త గారు కూడా సపోర్ట్ ఇస్తున్నారు. మొదట్లో moblies నా దగ్గరే పెట్టు కునే దాన్ని, కానీ వాళ్ళు న మాట వినే వారు కాదు, ముఖ్యంగా మా ఆయన, అందుకే ఇప్పుడు ఆ డ్యూటీ పెద్దవిడకి ఇచ్చాను, ఆవిడ అంటే అందరికి గౌరవం, అందుకే అందరూ కట్టుబడి ఉంటారు, ఈ నిబంధనకి " అని ముగించారు Mrs murthy.

నేను కూడా మా ఆవిడతో క్లుప్తంగా మాట్లాడి, నా మొబైల్ కూడా ఆ పెద్దవిడకు ఇచ్చేసా.

కానీ అప్పుడు ఓ సందేహం వెలుబుచ్చాను, ఎవరైనా బయట వాళ్లు, వీళ్ళతో మాట్లాడాలి అంటే ఎలా అని.

Mrs murthy చెప్పారు, అన్నయ్య గారు, నా ఫోన్ నెంబర్ అందరికి తెలుసు, %బతీస్త్రవత్% అయితే నాకు వాళ్ల ఫోన్ చేస్తారు, పైగా నా ఫోన్ స్మార్ట్ ఫోన్ కాదు, ఒక బేసిక్ ఫోన్ మాత్రమే, నా ఫోన్ కి ఈ నియమం వర్తించదు' అని వివరణ ఇచ్చారు.

రాత్రి dinner చేస్తున్నప్పుడు, అందరూ చక్కగా మాట్లాడు కుంటూ, ఒకరి సంగతులు మరొకరు తెలుసు కుంటూ, వంటకాలను ఆస్వాదిస్తూ కడుపు నిండా తిన్నారు. ఓ మంచి idea వాళ్ళ ఇల్లుని బొమ్మరిల్లుగా మార్చేసింది.

పంచాంగం

బుధవారం 31-8-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : శు. చవితి మ. 03.20
నక్షత్రం : చిత్త రా. 12.10
వర్జ్యం : ఉ. 07.54 ల 09.31 వ



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

## విఘ్నేశ్వరుని దండకము



శ్రీ పార్వతీపుత్రలోక త్రయస్తోత్ర చారిత్ర భద్రేభవక్త్రా మహాకాయ కాత్యాయనీనాథ సంజాత స్వామీ శివా సిద్ధి విఘ్నేశ నీ పాద పద్మంబులన్ నీదు కంఠంబు నీ బొజ్జ నీ మోము నీ మౌళి బాలేందు ఖండంబులు నాల్గు హస్తంబులున్నీ కరాళంబు నీ పెద్ద వక్త్రంబు దంతంబు నీ పాద హస్తంబు లంబోదరంబున్ సదా మూషికాశ్వంబు నీ మందహాసంబు నీ చిన్నితొండంబు, నీ గుజ్జురూపంబు, నీ శూర్పకర్ణంబు, నీ యజ్ఞోపవీతంబు, నీ దివ్యరూపంబు దర్శించి, హర్షించి సంప్రీతి మ్రొక్కంగ శ్రీ గంధమున్, కుంకుమాక్షతలాజలున్, పంకజంబుల్ తగన్ మల్లెలు న్మొల్లలు న్మంచి,చేమంతులన్, దెల్లగన్నేరులున్ మంకెనల్ పొన్నలున్ పువ్వులున్మంచి దూర్వంబులున్దెచ్చి, శాస్త్రోక్తరీతిన్ సమర్పించి పూజించి సాష్టాంగముంజేసి విఘ్నేశ్వరా నీకు టెంకాయ పొన్నంటి పండ్లున్ మరిన్మంచివౌ నిక్షుఖండంబులు రేగుబండ్లప్పడంబుల్ వడల్ నేతిబూరెన్ మదిన్ గోధుమప్పంబులున్ పునుగులు న్బూరెలున్ చొక్కమౌ చల్మిడిన్ చెల్లమున్ తేనెయుంజున్ను బాలాజ్యమున్నాను బియ్యంబు నామ్రంబు బిల్వంబు మేల్‌బంగారు బళ్లెమందుంచి నైవేద్యముం బంచనీరాజనంబున్ నమస్కారముల్‌జేసి విఘ్నేశ్వరా. నిన్ను బూజింపకేయన్య దైవంబులన్ బ్రార్థనల్ సేయుటల్ కాంచనంబోల్లకే ఇన్ముదాగోరు చందంబుగాదే మహాదేవా యోభక్తమందార యోసుందరాకారా యోభాగ్యగంభీర యోదేవచూడామణీ లోకరక్షామణీ బంధు చింతామణీ స్వామి నిన్నెంచ నేనెంత నీదాసదాసాను దాసుండ శ్రీదాంత రాజాన్వరాయుండ రామాభిదాసుండ నన్నెప్డు చేబట్టి సుశ్రేయనింజేసి శ్రీమంతుగాచూసి హృత్పద్మసింహాసనారూఢతన్నిల్పి కాపాడుటయేకాదు నిన్గోల్చి ప్రార్థించు భక్తాళికిన్ కొంగుబంగారమై కంటికిన్ రెప్పవై బుద్ధియున్విద్యయు న్నాడియన్ పంటియున్ పుత్రపౌత్రాభివృద్ధిన్ దగన్ కల్గగాజేసి పోషింపుమంటిన్ గృపన్ గావుమంటిన్ మహాత్మా యివే వందనంబుల్ శ్రీగణేశా నమస్తే నమః!

## డైట్ కళాశాలలో గేట్-2023 పై అవగాహనా సదస్సు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ అవకాశాలు మరియు గేట్-2023 పై మంగళవారం అవగాహనా సదస్సు జరిగినది. ఈ సదస్సుకు ముఖ్య అతిథి గా శ్రీ పి. రాజా కుమార్ గారు, సీనియర్ ఇంజనీర్ పాల్గొన్నారు. రాజా కుమార్ మాట్లాడుతూ బ్రహ్మ ఈ ప్రపంచాన్ని సృష్టిస్తే ఒక సివిల్ ఇంజనీర్ ఈ సమాజాన్ని సృష్టించారని వివరించారు. సివిల్ రంగంలో ఉద్భవిస్తున్న టెక్నాలజీల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులకు వాటి అందుబాటు గురించి వివిధ మార్గాలను సూచించారు. తాను స్థాపించిన కన్స్ట్రక్షన్ లీడర్స్ అను సాంకేతిక స్వచ్ఛంధ సంస్థ ద్వారా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆయన అందిస్తున్న పలు సేవలు గురించి తెలియజేసారు. ఈ సదస్సు లో డైట్ స్టూడెంట్ చాప్టర్ కోఆర్డినేటర్ హేమంత్ కుమార్ గారు మాట్లాడుతూ సివిల్ విద్యార్థులకు అందుబాటు లో ఉన్న ఉన్నత అవకాశాలను వివరించారు. సివిల్ విభాగాధిపతి ఎన్. రాము గారు మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవసరమైన పరిజ్ఞానం కన్స్ట్రక్షన్ లీడర్స్ సంస్థ ద్వారా రాజా కుమార్ గారు అందరికీ ఉచితంగా అందిస్తున్నారని పేర్కొని, ప్రతి ఒక్కరు ఆ సాంకేతికను అందిపుచ్చుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా నరసింహం మాట్లాడుతూ ఆధునికతను గురించి నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను సూచించారు. డైట్ చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుత నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీలో సూచిస్తున్న ఇండస్ట్రీకి అకాడెమిక్స్ కి మధ్య ఉన్న ఖాళీ ని ఇటువంటి గెస్ట్ లెక్చర్స్ మాత్రమే పూరించగలుగుతాయి అని నిర్దేశించారు. సదస్సు ముగింపు దశ లో రాజా కుమార్ ని శాలువా తో సన్మానించి జ్ఞాపిక ను బహుకరించారు. ఈ కార్యక్రమం లో సివిల్ విభాగ అధ్యాపకులు , డైట్ స్టూడెంట్ చాప్టర్ కోఆర్డినేటర్, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 31-8-2022

## గుడ్డు, పాలు శాకాహారమా?

శాకాహారం అంటే ఏమిటి? మాంసాహారం అంటే ఏమిటి? అనే విషయం పై శాస్త్రం చెప్పిన వివరణ పరిశీలిద్దాం!

భగవంతుని ప్రేరణ చేత ఈ భూమిపై చరాచర సృష్టి (పుట్టుక) అనేది నాలుగురకాలుగా విభజించి అర్థం చేసుకోబడింది.

వీటిని జరాయుజములు, అండజములు, స్వేదజములు, ఉద్భిజములు అని పిలుస్తారు.

1. జరాయుజములు:- గర్భంలోని పిండము నావరించియుండి మాయవలన పుట్టునవి.(మనుష్యులు పశువులు) 2. అండజములు:- (గుడ్డు నుండి పుట్టు పక్షులు, పాములు మొదలగునవి. 3. స్వేదజములు:- చెమటవలన పుట్టు దోమలు, నల్లులు మొదలగునవి. 4. ఉద్భిజములు :- విత్తనము పగలదీసి జన్మించు వృక్షలతాదులు

**ఇక ఇందులో రెండురకాలు:** "చర సృష్టి", "అచర సృష్టి".

జరాయుజములు, అండజములు, స్వేదజములను "చరసృష్టి" అనియు, ఉద్భిజములను మాత్రం "అచర సృష్టి" అనియు, చర అంటే కదిలేవి. (మనుషులు, పశువులు, పక్షులు, పాములు, దోమలు, నల్లులు ఇటువంటివి కదలిక కలిగి ఉంటాయి) ఇవి ముఖ్యంగా తమ కదలికలను తమను తాము కాపాడుకునే పనిలోనూ తమ ఆహార ప్రయత్నంలోనూ వాడతాయి.

ఇవి రజోగుణ, తమోగుణ స్వభావులు. అందువల్ల ఇవి ధరించే శరీరాలను దోషభూయిష్టమైనవిగా, అంతర్గతంగా దుర్గంధాన్ని ఆవరించి యుండేవిగా భావించి వీటిని 'నీచమని', 'మాంసమని', మాంసాహారమనీ పూర్వీకులు చెప్పారు. ఈ నీచము అనే మాటనుండే నీచు అనే అర్థం మాంసానికి వచ్చింది. ఈ చరసృష్టి అంతా తల కిందకు దించి తమ ఆహారాన్ని స్వీకరించ ప్రయత్నంచేస్తాయి. పశువులు మేతమేసినా, మానవులు ఆహారంతింటున్నా తలను నీచానికి చూస్తారు కాబట్టి నీచం అనే పదం వాడారు.

ఇకపోతే ఉద్భిజములు: విత్తనమునుండి వచ్చేవి. వీటిని ఉచ్చములు అని అంటారు. ఇవి వీలైనంతవరకూ సూర్యుడిని అందుకోవడానికి ఆకాశంవైపు సాగుతాయి. ఇవి అత్యధికశాతం సత్వగుణపూరితములు. అందువల్ల వీటిని 'శాకాహారమని' అంటారు.

చరసృష్టిని ఆహారము కొరకు వాడగూడదు అని యాజ్ఞవల్క్యస్మృతి చెబుతోంది. ఒక జంతువు యొక్క ఒక కాలు మనం కత్తిరిస్తే అది జీవితాంతం కుంటుతుంది. అంతేగానీ వేరొక కాలు మొలిపించుకోలేదు.

కానీ అచరసృష్టి దీనికి భిన్నం. ఒక చెట్టుయొక్క ఒక కొమ్మని నరికితే అది వేరొక కొమ్మను మళ్ళీ మొలిపించుకుంటుంది. చెట్టు తన ఆకులను సమృద్ధిగా రాల్చేస్తుంది. చెట్టు తన పండ్లను రాల్చేస్తుంది. అలాగే వరి వంటి మొక్కల ధాన్యాన్ని మనం ఆ మొక్క ప్రకృతిసిద్ధంగా చనిపోయిన తర్వాతే పంటను కోసి విత్తనాలను ఇంటికి తెచ్చుకుంటాము. ఈ అచరసృష్టి తమకు ఒకచోట ఆహారం దొరకలేదుగదా అని వేరొకచోటికి కదలవు వీటిలో సత్వగుణం (సత్వం సుఖే సంజయతి). అందువల్ల అరటి, మామిడి, గోధుమలు, యవలు, తిలలు, వంటి వాటిని భుజిస్తే సత్వగుణవృద్ధి జరిగి ఆలోచనలో క్రూరత్వం నశించి మనిషి ఆరోగ్యపూరితమైన జీవనాన్ని సాగిస్తాడు కాబట్టి శాకాహారము (అచర చేతనా సృష్టి) ని భుజించి మానవుడు సుఖించి కైవల్యాన్ని పొందవచ్చని సాధనాగ్రంధములలో ఋషులు బోధించారు.

**ఇక ఈ శాకాహర మాంసాహారం గూర్చి.**

మానవులు మావినుండి పుడతారు. తల్లి పాలు తాగి పెరుగుతారు. అలాగే తోటి జరాయుజములైన ఆవులు, లేడులు, గుర్రముల వంటి వాటి పాలు వీరు తాగవచ్చు అని చెప్పారు.

ఈ పాలు అనేవి తమ బిడ్డ తాగేదాని కంటే రెండింతల ఎక్కువగానే జరాయుజములు ఉత్పత్తిచేస్తాయి. కాబట్టి దూడ తాగిన తర్వాత మిగిలిన పాలను ఈ జరాయుజములు సహజంగానే విసర్జించేస్తాయి. అంటే పితకకపోతే ఎక్కువైనపాలను ఏ చెట్టుకో పాదుగును అదిమిపెట్టి కార్చేస్తాయి. కాబట్టి ఇలాంటి పాలు సేకరించడంవల్ల జరాయుజముల ప్రాణనష్టాన్ని కలిగించడం జరగడంలేదు!

**కాబట్టి పాలు ఖచ్చితంగా శాకాహారమే!**

అయితే దీనికి ఒక నియమం చెప్పారు. ఉద్భిజములను' తిని బ్రతికే 'జరాయుజముల' పాలుమాత్రమే శాకాహారం %--% అంటే గడ్డితిని పాలిచ్చే ఆవుపాలు శాకాహారం.

కానీ మిగిలినవాటిని తిని పాలిచ్చే జరాయుజముల పాలు 'మాంసాహారం అంటే ఆవును తిని పాలిచ్చే పులి పాలు మాంసాహారమే!

**మానవులు స్వతస్సిద్ధంగా ఉద్భిజములను' తిని బ్రతికే 'జరాయుజములు'.**

గుడ్డు అనేది ఖచ్చితంగా మాంసాహారమే! కొన్ని రసాయనాలనుపయోగించి పెరగకుండా దానిలోని జీవాన్ని మాతృగర్భంలో ఉండగానే చంపేస్తారు. అందుకే అది పుట్టిన తర్వాతగూడా పెరగకుండా గుడ్డులాగా మిగిలిపోతుంది. ఆ గుడ్డులోనుండి పిల్ల బైటికి రాకుండా రసాయనాలు వాడి, పైగా పిల్లరాదుగదా! అది శాకాహారమే అని చెప్పడం అర్థంలేని వాదం.

కాబట్టి సూక్ష్మంగా ఏది కదులుతుందో, ఏది కదిలి తన ప్రాణాలను కాపాడుకో ప్రయత్నిస్తుందో, ఏది కదలిక కలిగే తనవంటి ప్రతిరూపానికి జన్మనిస్తుందో దానిని తినడం మాంసాహారం. గుడ్డు ఖచ్చితంగా మాంసమే! పాలు శాకాహారం. ఏది కదలదో, ఏది తన కొమ్మలను మరింతగా, ఆకులను మరింతగా మొలిపించుకోగలుగుతుందో అది శాకాహారం. చేపలు 'అండజముల' క్రిందకే వస్తాయి. అంటే గుడ్లనుండి పుట్టేవి. కదలిక కలిగినటువంటివి. కాబట్టి చేపలవంటివిగూడా మాంసాహారంక్రిందకే పరిగణించబడుతుంది. మానవుల ప్రేగులు దాదాపు ఏడు మీటర్ల పొడవుంటాయి. మానవులు స్వతస్సిద్ధంగా శాకాహరజీవులు. అలాగే జీవించాలి.



# రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

## రూ. 32 కోట్లతో కశింకోట-బంగారుమెట్ట రోడ్డు విస్తరణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం బి.ఆర్.టి. కాలనీలో కసింకోట నుంచి బంగారుమెట్ట వెళ్లే రోడ్డు విస్తరణ పనులకు మంత్రి గుడివాడ అమర్నాథ్ శంకుస్థాపన చేశారు..సుమారు 32 కోట్ల రూపాయల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. వీలైనంత త్వరగా ఈ రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేసి, రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్య పరిష్కారం అవుతుంది...

అనంతరం అక్కడి నుంచి గుడివాడ నగర్లోని జగనన్న కాలనీకి చేరుకున్న మంత్రి అమర్నాథ్ అక్కడ ఏర్పాటుచేసిన వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అక్కడ 80 ఇళ్ల నిర్మాణాన్ని మంత్రి ప్రారంభించి,మరికొంతమందికి ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మంత్రి వద్దకు వచ్చి తమకు ఇళ్ల పట్టాలు రాలేదని చెప్పుకొచ్చారు.. దీనిపై ఆయన స్పందిస్తూ అధికారులు వెంటనే వారి అభ్యర్థనలను స్వీకరించి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 90 రోజుల్లోగా అర్హులైన వారందరికీ పట్టణాల అందాలని ఆయన ఆదేశించారు.

**పార్టీలో చేరికలు :** ఈ సందర్భంగా పెద్దిశెట్టి రమేష్, దాడి రాజేశ్వరి నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ నుంచి సుమారు 30 మంది నాయకులు వైయస్సార్సీపిలో చేరారు. వీరికి మంత్రి అమర్నాథ్ పార్టీ కండువా కప్పి,పార్టీలోకి స్వాగతం పలికారు.. పార్టీ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, జగన్మోహన్ రెడ్డి విధివిధానాలకు ఆకర్షితులమై తాము ఈ పార్టీలో చేరుతున్నట్టు రమేష్ తెలియచేశారు.

**మంత్రిని కలిసిన ఆటో సంఘం నాయకులు :** ఇదిలా ఉండగా సుమారు నాలుగు గ్రామాలకు చెందిన సుమారు 70 మంది ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు అమర్నాథ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అమర్నాథ్ కు ఖాకీ షర్టు తొడిగి సన్మానించారు..ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ తాము ఈ ప్రాంతంలో ఆటో స్టాండ్ ఏర్పాటు అందుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాల్సిందిగా మంత్రి అమర్నాథ్ ను కోరి కొత్తూరు ఎంపీటీసీ మురుగుతి సంతోషి కుమారి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు..అధికారులతో మాట్లాడి త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బీశెట్టి వరాహ సత్యవతి అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు సర్పంచ్ యల్లపు రమేష్, ఎంపీటీసీ మొల్లేటి హైమ శివాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, కొత్తూరు ఎంపిటిసి మురుగుతి సంతోషి కుమారి, బుద్ధ నాగేశ్వరరావు బుద్ధ సత్యనారాయణ ఎండిఓ చంద్రశేఖర్ అనకాపల్లి మండల కార్యదర్శి బిశెట్టి జగన్ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి మలసాల కిషోర్, గున్నయ్య నాయుడు, గోవింద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలపై ప్రభుత్వ ఆంక్షలు దారుణం: పల్లా శ్రీనివాస్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** హిందువుకులు ఎంతో పవిత్రంగా పూజించే అది దేవుడు విగ్నేశ్వరుడి పండగ పై వైసీపీ ప్రభుత్వం ఆంక్షలు విధించడం చాలా దారుణమని, లౌకిక దేశంలో ఇలాంటి ఆంక్షలు ఏ రాష్ట్రంలోనూ లేవని ఆ వినాయకీడే ఈ ప్రభుత్వానికి సత్ బుద్దిని ప్రసాదించాలని టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు, గాజువాక నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బలగ బాలు నాయుడు ఆధ్వర్యంలో 73వ వార్డు అన్నా కాంటీన్ వద్ద జరిగిన వెయ్యి మట్టి వినాయక ప్రతిమల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న పల్లా.. అందరు మట్టి వినాయకుని పూజించాలని ప్లాస్టర్ అఫ్ ప్యారీస్ తో చేసిన విగ్రహాలకు దురంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ నియోజకవర్గ సామానవ్యకర్త ప్రసాదుల శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు గొలగాని రమణ, సింగూరు అనంత్, నమ్మి సింహాద్రి,ప్రకాష్, వియ్యపు నరేష్, ముత్యాలమ్మ, లక్ష్మి నారాయణ, జ్యోతి, రాణి,శ్రీనివాస్ వార్డు నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం : మంత్రి శంకరనారాయణ



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** వినాయకచవితి సంధర్భంగా నడుపూరు గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ సంకటమోచన గణపతి ఆలయంలో మట్టి గణపతి విగ్రహాలను ఆలయాకమిటి ఆధ్వర్యంలో మంగళవారం పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 76 వ వార్డు వైసీపీ ముఖ్యనాయకులు మంత్రి శంకరనారాయణ పాల్గొని ఆయన చేతులమీదగా విగ్రహాలను స్థానిక ప్రజలకు అందజేశారు. ఈ సంధర్భంగా శంకరనారాయణ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలను కాకుండా మట్టి గణపతిని పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అవుతాం అని అన్నారు. అలాగే ఈ సంకటమోచన గణపతి ఆలయంలో గణపతి నావరాత్రులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలియపరిచారు.. కరోనా బారిన పడి గత రెండు సంవత్సరాలుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసుకోలేకపోయామని, ఈ సంవత్సరం పూజా కార్యక్రమంలో భాగంగా సర్వేజనా సుఖినోభవంతు ప్రజలందరూ సుఖశాంతుల్లో జీవించాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కులుకూరి శ్రీనివాసరావు, జీలకర్ర రమణ, ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర బాబు, రాజు, నాగేంద్ర, పివి నగేష్, ఎం నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ పూలింగ్ రైతులకు వెంటనే ప్లాట్లను కేటాయించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గంలో భూసేకరణలో భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లను వెంటనే కేటాయించాలని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జీ పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు. రైతులకు ఏడాదికి ఎకరాకు 30వేల రూపాయల పంటనష్టం చెల్లించాలని కోరారు. బలవంతపు భూసేకరణ చేస్తే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.భూసేకరణ విషయంలో సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ను తప్పకుండా పాటించాలని కోరారు.

అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యేపీలా గోవింద సత్యనారాయణ నిరసన తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రవి సుభాష్ కి వినతిపత్రం అందజేశారు. జీడీ,మామిడి, సరుగుడు రైతులకు ఎకరాకు 30వేలు పంట పరిహారం ఇవ్వాలని కోరామని తెలిపారు.

రైతులకు వి ఎం ఆర్డీఏవారు అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇస్తామని చెప్పి నేటికి పేదల భూములను ల్యాండ్ పూలింగ్ లో తీసుకొని 2సంవత్సరాలు కావస్తున్నా నేటికి వారికి ప్రత్యామ్నాయ ప్లాట్లను కేటాయించలేదని తెలిపారు.కొంతమంది రైతులకు ఎల్ పి సిలు ఇచ్చినప్పటికి వారికి ప్లాట్లను ఎక్కడ కేటాయించారో తెలియజేయలేదని, దీనితో రైతులు ఆందోళన చెందుతున్నారనీ అన్నారు. సుప్రీం కోర్టు రైతుల సమ్మతి మేరకే ల్యాండ్ పూలింగ్ లో భూములను తీసుకోవాలని చెప్పినప్పటికి కొన్ని గ్రామాలలో రెవెన్యూ సిబ్బంది రైతులపై ఒత్తిడి తెచ్చి బలవంతపు భూసేకరణ చేస్తున్నారని ఇది ముమ్మాటికీ సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమే అని అన్నారు.అంతేకాకుండా పేదల భూములను భూసేకరణ చేసి 2సంవత్సరాలు కావస్తోంది.ఈ భూములపై ఉన్న జీడీ, మామిడి, సరుగుడు వంటి పంటలను అప్పుడే తీసి వేశారని దీనివలన వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు ఎంతో నష్టం జరుగుతుందని అన్నారు. అందువలన ఎకరాకు 30వేల రూపాయలు నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు.

భూములు ఇచ్చిన రైతులకు అక్కడే వి ఎం ఆర్ డి ఏ అభివృద్ధి చేసిన ప్లాట్లను ఇస్తామని చెప్పి,ఇప్పుడు ఎక్కడో కొండ ప్రాంతాలలో, ప్రాధాన్యత లేని చోట ఇస్తున్నారని, దీనినితాము ఖండిస్తున్నాము. భూసేకరణలో దళారులు రైతులను మభ్య పెట్టి వారి వద్ద నుండి తక్కువుకే ఎల్ పి సిలను కొనుగోలు చేస్తున్నారని దీనిపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ల్యాండ్ పూలింగ్ బాధిత రైతులు, మహిళలు, పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా, రీసైక్లింగ్ పై తెలుగుదేశం నిరసన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలోని పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని వైసీపీ నాయకులు అక్రమంగా ఇతర దేశాలకు తరలించి సొమ్ము చేసుకోవడం, రేషన్ బియ్యంను రీసైకిలింగ్ చేసి మరలా అమ్ముకోవడం ద్వారా వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారని ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని వైసీపీ నాయకులు అక్రమంగా అమ్ముకోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీ అనగా గురువారం నాడు నియోజకవర్గంలోని ఏదైనా ఒక రేషన్ షాపు ముందు పార్టీ శ్రేణులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్ళి వినతిపత్రం ఇవ్వాలి. అన్ని నియోజకవర్గాలలో ఈ కార్యక్రమంను విజయవంతగా పార్టీ శ్రేణులను నిర్వహించాలని నాగ జగదీష్ కోరారు.

# తైక్వాండో కోచ్ ఆలీకి సన్మానం




**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో గోపాలపట్నం ఇండోర్ స్టేడియంలో క్రీడా ప్రముఖులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం చేసారు .ఈ సందర్భంగా తైక్వాండో కి సంబంధించి ఆరిలోవలో ఉచిత వేసవి క్రీడా శిబిరం నిర్వహించి ఎక్కువమంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన తైక్వాండో కోచ్ ఎస్. కె అలీకి డీఎస్ఓ ఎన్ .సూర్యరావు ,జెడ్పి సీ.ఈవో సత్యనారాయణ, ద్రోణాచార్య గ్రహీత వెంకటేశ్వరరావు ,ధ్యాన్చంద్ గ్రహీత ఎన్.ఉష , డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.

# వినాయకుని మట్టి ప్రతిమలు పంపిణీ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుని పూజించాలని 12 వార్డు టీడీపీ ఇన్ ఛార్జ్ అప్పలరాజు నిర్మల అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని 12వార్డు తోట గరువు టీడీపీ కార్యాలయంలో వార్డు ఇన్ఛార్జ్ ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి నిర్మల ఆధ్వర్యంలో సుమారు 500 మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పాలరావు పాల్గొన్నారు.

## ఆస్తమాని నిర్వహించడంలో ఇన్‌హేలర్స్ ప్రభావవంతమైనవని మరియు సురక్షితమని వైద్య నిపుణులు బలపరుస్తున్నారు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సిప్లా తన రోగుల అవగాహనా ప్రచార తాజా ఫేస్ ప్రారంభించింది, బేరోగ్ జిందగి, ఆస్తమా గురించి మరియు ఆస్తమాతో బాధపడుతున్న వ్యక్తులకు ఇన్‌హేలర్స్ ప్రభావవంతమైన మరియు సురక్షితమైన చికిత్సా విధానమని అవగాహన పెంచడం పై దాని ప్రయాసలలో ఒక భాగం. ఈ ప్రచారం విద్య, అపోహలను పరిష్కరించడం మరియు రోగులు మరియు వైద్యుల మధ్యన కమ్యూనికేషన్ పెంచడం ద్వారా చికిత్స కొరకు ఇన్‌హేలర్స్ వాడక అవగాహనను మెరుగుపరచాలని ప్రయత్నిస్తోంది.

గ్లోబల్ బర్డన్ ఆఫ్ డిసీస్ రిపోర్ట్ ప్రకారంగా, భారతదేశంలో ఆస్తమాటిక్స్ సంఖ్య 3.43 మిలియన్ల కన్నా ఎక్కువగా ఉంది. భారతదేశం గ్లోబల్ ఆస్తమా బర్డన్‌కి 13% తోడ్పడుతోంది మరియు 43% కన్నా ఎక్కువ ఆస్తమా-సంబంధిత మరణాలకు ప్రతి సంవత్సరం లెక్క ఇస్తోంది, దీనివల్ల ఇది ప్రపంచ ఆస్తమా రాజధానిగా చేయబడుతోంది.

డా. జె. వి. ప్రవీణ్, చెస్ట్ ఫిసిషియన్ మరియు క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, విశాఖపట్నం, "టైర్ నగరాలలోని ప్రజలు, ఎక్కడైతే వ్యాధి ప్రాబల్యం అధికంగా ఉన్న చోట, ఆస్తమా నిర్వహణ కొరకు అగ్ర ఆటంకాలను పరిష్కరించడం చాలా క్లిష్టమైన విషయం. ఆస్తమాతో బాధపడే రోగులు వ్యాధిని నియంత్రించుకోవడం, మంచి నాణ్యమైన జీవితాన్ని గడపడానికి సహాయపడేందుకు ఇన్‌హేలర్స్ మరియు ఇన్‌హెలేషన్ థెరపి వైద్యపరంగా ఇవ్వబడినది మరియు సురక్షితమైన చికిత్స. ఊపిరితిత్తులకు నేరుగా మందును పంపిణీ చేయడంలో ఇన్‌హేలర్స్ సాయపడతాయి, ఇది ఇక్కడ ఆస్తమా లక్షణాలను నివారించడానికి, ఉపశమనం ఇవ్వడానికి, మరియు ఫ్లేర్-అప్స్‌ని తగ్గించి నియంత్రించడానికి పని చేస్తుంది. అయినప్పటికినీ, మన సమాజంలో ఇన్‌హేలర్స్ చికిత్సగా అత్యధికంగా అపనిందకి గురైయింది దీనివల్ల ఆస్తమా రోగులు ప్రొఫెషనల్ సహాయం తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు.

# విఘ్నేశ్వరుని పూజా విధానము

## దీపం ప్రజ్వాల్య (దీపారాధనము చేయవలెను)

శ్లో॥ అగమార్ధంతు దేవానాం, గమనార్థంతు రాక్షసాం

కుర్యాద్ఘంటారవం తత్ర, దేవతాహ్వాన లాంఛనం॥

(ఈ శ్లోకము చెప్పుచు గంట వాయించవలెను)

శ్లో॥ ఓం శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం, చతుర్భుజం

ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే॥

**ఆచమనం** : ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా అని(మూడుమార్లు పంచపాత్రలో నీళ్ళ ఉద్ధరిణ తో సేవించాలి)గోవింద, విష్ణు, మధుసూదన, త్రివిక్రమ,వామన శ్రీధర, హృషీకేశ,పద్మనాభ, దామోదర, సంకర్షణ,వాసుదేవ, ప్రద్యుమ్న, అనిరుద్ధ,పురుషోత్తమ, అధోక్షజ,నారసింహ, అచ్యుత, జనార్థన, ఉపేంద్ర, హరయే శ్రీకృష్ణాయనమః।

శ్లో ॥ ఆపదామప హర్తారం దాతారం సర్వసంపదాం లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం॥

శ్లో ॥ సర్వ మంగళమాంగళ్యే శివే సర్వార్థసాథికే శరణ్యే త్ర్యంబకేదేవి నారాయణి నమోస్తుతే॥

( ఈ క్రింది నామములతో పువ్వులు గాని, అక్షింతలు గాని విఘ్నేశ్వరుని పై వేయవలెను)

శ్రీ లక్ష్మీనారాయణాభ్యాం నమః శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః, శ్రీ వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః, శ్రీ శచీ పురందరాభ్యాం నమః, శ్రీ అరుంధతీ వశిష్ఠాభ్యాం

**నమః, శ్రీ సీతారామాభ్యాం నమః.**

( ఈ క్రింది వాక్యాన్ని అంటూ చుట్టుప్రక్కల నున్న వారిపై అక్షింతలు వేయవలెను.)

సర్వేభ్యో మహాజనే భ్యో నమః, అయం ముహూర్త: సుముహూర్తోస్తు.

(అక్షింతలు ఎడమవైపు వేసుకొని ప్రాణాయామము-ముక్కు మూసుకుని)

ఉత్తిష్ఠన్తు భూతపిశాచా: ఏతే భూమిభారకా:॥ యేతేషామ విరోధేన, బ్రహ్మకర్మ సమారభే॥(అక్షంతలు నాలుగువైపులా చల్లుకోవలెను)ఓం భూః, ఓం భువః,ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యం, ఓం తత్సర్వితు ర్వరేణ్యం,భర్గోదేవస్య ధీమహి ధియోయోనః, ప్రచోదయాత్, ఓం మాపో జ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥(గాలిని పీల్చి విడువ వలెను.)

:: సంకల్పం::

మమ ఉపాత్తదురితక్షయ ద్వారా,శ్రీ పరమేశ్వర ముద్దిశ్య,శ్రీపరమేశ్వర, ప్రీత్యర్థం శుభే శోభనముహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే ప్రథమ పాదే, జంబూద్వీపే, భరతవర్షే భరత ఖండే, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చంద్రమానేన శ్రీ శుభకృత్ నామ సంవత్సరే దక్షిణాయనే, వర్షఋతౌ, భాద్రపదమాసే, శుక్ల పక్షే, చవితి తిథౌ గురువాసరే చిత్త నక్షత్ర శుభయోగే, శుభకరణ, ఏవంగుణ విశిష్టాయాం, శుభతిథౌ (పురుషులైనచో) నామదేయస్య శ్రీమాన్.....గోత్రము ......... నామధేయః, అహం (వివాహం అయితే ) ధర్మపత్నీ సమేత శ్రీమతహ గోత్రస్య ..... నామధేయస్య(పేరు చెప్పాలి), ధర్మపత్నీ సమేతస్య(స్త్రీలైనచో) శ్రీమతి.....గోత్రవతీ...... నామధేయవతీ యజమానస్య,శ్రీమత్యా: ......గోత్రవత్యా: ........ నామధేయ వత్యా: యజమానస్య, క్షేమ స్థైర్య,ధైర్య,విజయ, అభయ, ఆయురారోగ్య, ఐశ్వర్యాభివృధ్యర్థం (ఏ దేవతని పూజంచదలచుకుంటే ఆ దేవత పేరు చెప్పవలెను)శ్రీవినాయక దేవతాముద్దిశ్య శ్రీవినాయకదేవతా ప్రీత్యర్థం యావచ్ఛక్తి ధ్యాన వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే. ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్యర్థం శ్రీ మహా గణాధిపతి పూజాం కరిష్యే తదంగ కలశారాధనం కరిష్యే. కలశం గంథ పుష్ప అక్షతై: అభ్యర్చ అంటూ ఉద్ధరిణీ/గ్లాసుచుట్టూ మూడు చోట్ల తొలుత గంథం తర్వాత కుంకుమలతో బొట్లు పెట్టాలి. కలశంలో పువ్వులు అక్షింతలు వేసి) హస్తేన అక్షాద్య(గ్లాసుపై కుడిచేయ్యిపెట్టి దిగువనున్న శ్లోకం చదువలెను)

శ్లో ॥ కలశస్య ముఖే విష్ణుః, కంఠే రుద్ర స్సమాశ్రిత: మూలే తత్రస్థితో బ్రహ్మ, మధ్యేమాతృగణా: స్మృతా: కుక్షౌతు సాగరాస్సర్వే సప్త ద్వీప వసుంధరా,ఋగ్వేదోధ యజుర్వేద,స్సామవేదో హ్యధర్వణః, అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితా:॥

**మం॥** ఓం ఆకలశేషు ధావతి పవిత్రే పరిషిచ్యతే ఉక్ధైర్యజ్ఞేషు వర్ధతే, ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతా న్యాప:,ప్రాణావ అప: పశవ ఆపో అన్నమాపో,అమృతమాప, స్సమ్రాడాపో, విరాడాప, స్వరాడాప,శ్చందాగ్ం ష్యాపో జ్యోతీగ్ం ష్యాపో, యజూగ్ం ష్యాప, సత్యమాప,స్సర్వాదేవతా ఆపో భూర్భువస్సువరాప ఓమ్.

శ్లో ॥ గంగేచ యమునే,చైవ, గోదావరి,సరస్వతి, నర్మదే,సింధు కావేరి, జలేస్మిన్, సన్నిధం కురు॥ ఆయాంతు దేవ పూజార్థం మమ దురితక్షయ కారకా: కలశోదకేన దేవం ఆత్మానం సంప్రోక్ష్యం పూజా ద్రవ్యాణిచ సంప్రోక్ష, (అంటూ దేవుని పాదాలపై, తన శిరస్సుపై, పూజాద్రవ్యాలపై కలశలో నీరు జల్లు కోవలెను)

శ్లో ॥ ఓం గణానాం త్వాగణపతిగ్ం హవామహే। కవిం కవీనా ముపవశ్రవస్తమమ్।జ్యేష్టరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశృణ్వన్నూతి భిస్సీద సాదనమ్॥ ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి, ఆవాహయామి, రత్నసింహాసనం సమర్పయామి(పుష్పములు వేయాలి) ఓం మహాగణాధిపతయే నమః పాదయో పాద్యం సమర్పయామి (పువ్వులుతో నీరు చల్లాలి, హస్తయో: అర్ఘ్యం సమర్పయామి,ముఖే ఆచమనీయం సమర్పయామి(పువ్వుతో నీరు జల్లాలి) స్నపయామి (పువ్వుతో నీరు జల్లాలి)

శ్లో ॥ ఓమ్ ఆపోహిష్ఠామయో భువస్తాన ఉర్జేదధాతన। మహేరణాయచక్షసే। యోవశ్శివతమోరసస్తస్య భాజ యతేహన:। ఉశతీరివ మాతర:।తస్మా అరఙ్గమామవో యస్య క్షయాయ జిన్వథ ఆపోజన యథాచన: ఓం శ్రీ మహాగణాధిపతయే నమః స్నానం సమర్పయామి(పువ్వుతో నీరు జల్లాలి) స్నానానంతరం శుద్ధఆచమనీయం సమర్పయామి.(పళ్ళెంలో నీరు విడువవలెను)

**వస్త్రం:** ఓమ్॥ అభివస్త్రాసువసనా న్యర్షాభిధేనూ సుదుఘా: పూయమానా:। అభిచన్ద్రా భర్తవేనో హిరణ్యా భ్య శ్వానో రధినో దేవసోమ॥ ఓం శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి, వస్త్రార్థం అక్షతాన్ సమర్పయామి. వస్త్రానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి।.

**యజ్ఞోపవీతం:** ఓమ్॥యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురుస్తాత్। ఆయుష్యమగ్ర్యం ప్రతిముఞ్చశు భ్రంయజ్ఞోపవీతంబలమస్తుతేజ:। ఓం శ్రీ మహాగణాధిపతయే నమః,యజ్ఞోప వీతం సమర్పయామి. యజ్ఞోపవీతార్థం పుష్పం సమర్పయామి (వస్త్ర, యజ్ఞోపవీతాలు దూదితొ చేసివేయాలి. యజ్ఞోపవీతానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

**గంధం:** ఓమ్॥ ఓం గన్ధ ద్వారాం దురా దర్షాం నిత్య పుష్టాం కరీషిణీమ్। ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామి హోపహ్వయే శ్రియామ్। ఓం శ్రీం మహాగణాధిపతయే నమః గంధం సమర్పయామి।

**ఆభరణమ్:** ఓమ్ ఆయనేతే పరాయణే దూర్వారోహన్తు పుష్పిణీ:। హ్రదాశ్చ పుణ్డరీకాణి సముద్రస్య గృహా ఇమే॥ ఓం శ్రీ మహాగణాధిపతయే నమః పుష్పై: పూజయామి ఓం సుముఖాయనమః, ఓం ఏకదన్తాయ నమః, ఓం కపిలాయనమః,ఓం గజకర్ణకాయనమః,ఓం లంబో దరాయ నమః, ఓం వికటాయ నమః, ఓంవిఘ్నరాజాయనమః, ఓం గణాధిపాయనమః, ఓం ధూమకేతవే నమః, ఓం గణాధ్యక్షాయ నమః ఓం ఫాలచన్ద్రాయ నమః, ఓం గజాననాయ నమః, ఓం వక్రతుండాయ నమః, ఓం శూర్పకర్ణాయ నమః, ఓంహేరంబాయనమః, ఓంస్కంద పూర్వజాయ నమః॥

**ఏకవింశతి పత్ర పూజ: (పత్రిపూజ చేయాలి)**

సుముఖాయనమః మాచీపత్రం పూజయామి, వటవేనమః దాడిమీ పత్రం సమర్పయామి, గణాధిపాయ నమః బృహతీపత్రం పూజయామి, సర్వేశ్వరాయ నమః దేవదారుపత్రం సమర్పయామి, ఉమాపుత్రాయ నమః బిల్వపత్రం పూజయామి, ఫాలచంద్రాయనమః మరువకపత్రం సమర్పయామి, గజాననాయ నమః దూర్వాయుగ్మం పూజయామి, హేరంబాయ నమః సింధువారపత్రం సమర్పయామి, హరసూనవే నమః దత్తూర పత్రం సమర్పయామి, శూర్పకర్ణాయ నమః జాజీపత్రం సమర్పయామి, లంబోదరాయ నమః బదరీపత్రం సమర్పయామి, సురాగ్రజాయ నమః గండకీపత్రం సమర్పయామి, గుహాగ్రజాయ నమః అపా మార్గపత్రం సమర్ప, ఇభవక్త్రాయ నమః శమీపత్రం సమర్పయామి, యామిగజకర్ణాయ నమః, వినాయకాయనమః అశ్వత్థపత్రం సమర్పయామి, తులసీపత్రం సమర్పయామిఏకదంతాయ నమః

సురసేవితాయనమః అర్జునపత్రం సమర్పయామి, చూతపత్రం సమర్పయామి వికలాయనమః, కపిలాయనమః అర్కపత్రం సమర్పయామి, కరవీర పత్రం సమర్పయామిభిన్న దంతాయనమః ఓం గం గణపతయేనమఃశ్రీ గణేశ్వరాయ నమః విష్ణుక్రాంత పత్రం సమర్ప యామి, ఏకవింశతిపత్రాణి సమర్పయామి.

(పై మంత్రమును చదువుతూ తదేక ధ్యానముతో పత్రములతో నర్చించవలెను)

అక్షతలు, పువ్వులతో క్రింది అష్టోత్తర శతనామపూజ చేయవలెను

ఓం శ్రీమహాగణాధిపతయేనమః అష్టోత్తర శతనామ పూజాం కరిష్యే

ప్రతి నామమునకు ముందు "ఓం" అని చివర "నమః" అని చేర్చి చదవవలెను

ఓం గజాననాయ నమః, గణాధ్యక్షాయ, విఘ్నరాజాయ, వినాయకాయ, ద్వైమాతురాయ, ద్విముఖాయ, ప్రముఖాయ, సుముఖాయ, కృతినే, ప్రథమాయ, ప్రాజ్ఞాయ, విఘ్నకర్త్రే, విఘ్నహంత్రే, విశ్వనేత్రే, విరాట్పతయే, శ్రీపతయే, వాక్పతయే, శృంగారిణే, సర్వకర్త్రే, సర్వనేత్రే, సర్వసిద్ధిప్రదాయ, సర్వసిద్ధయే, పంచహస్తాయ, పార్వతీనందనాయ, ఓంసత్యధర్మిణే నమః, సఖ్యేసరసాంబు నిధయే, నిధయే, ప్రభవే, కుమారగురవే, అక్షోభ్యాయ, సుప్రదీపాయ, సుఖనిధాయే, సురాధ్యక్షాయ, సురారిఘ్నాయ, మహాగణపతయే, మాన్యాయ, మహాకాలాయ, మహాబలాయ, హేరంబాయ, లంబజఠరాయ, హ్రస్వగ్రీవాయ, మహోదరాయ, మదోత్కటాయ, పుష్కరోత్క్షిప్త, అగ్రగణ్యాయ, అగ్రపూజ్యాయ, అగ్రగామినే, మంత్రకృతే, చామీకరప్రభాయ, పరస్మై, సర్వోపాస్యాయ, అప్రాకృతపరాక్రమాయ, యక్షకిన్నర సేవితాయ, విఘాతకారిణే, మహేశాయ, దేశాంగాయ, మణికింకిణీ మేఖలాయ, సమస్తదేవతా మూర్తయే, సహిష్ణవే, సతతోత్థితాయ, కుంజరాసురభంజనాయ, ప్రమోదాయ నమః,



మోదకప్రియాయ, శాంతిమతే, కపిత్థవన ప్రియాయ, బ్రహ్మచారిణే, బ్రహ్మరూపిణే, మహావీరాయ, మంత్రిణే, మంగళస్వరాయ, ప్రమథాయ, గంగాసుతాయ, గణాధీశాయ, గంభీరనినదాయ, వటవే, ధృతిమతే, కామినే, అభీష్టవరదాయ, జ్యోతిషే, భక్తనిధయే, భావగమ్యాయ, మంగళప్రదాయ, అవ్యక్తాయ, ఆశ్రిత వత్సలాయ, శివప్రియాయ, శీఘ్రకారిణే, శాశ్వతాయ, బలాయ, బలోత్థితాయ, భవాత్మజాయ, పురాణపురుషాయ, పూష్ణే(ధారిణే), బ్రహ్మవిద్యావిధాయకాయ, జిష్ణవే, విష్ణుప్రియాయ, భక్తజీవితాయ, జితమన్మధాయ, ఐశ్వర్యకారణాయ, జ్యాయసే, విశ్వదృశే, కల్యాణగురవే, ఉన్మత్తవేషాయ, పరజితే, సమస్తజగదాధారాయ, సర్వైశ్వర్యప్రదాయ, ఆక్రాంతచిదచిత్ప్రభవే, శ్రీ విఘ్నేశ్వరాయ నమః.

**అథ:** దూర్వాయుగ్మపూజ , (గరిక, గడ్డి పోచల పూజ), గణాధిపాయనమః దూ ర్వాయుగ్మం పూజయామి। ఉమాపుత్రాయనమఃదూ ర్వాయుగ్మం పూజయామి। ఆఖువాహనా యనమః దూర్వాయుగ్మంపూజయామి॥ వినాయకాయనమః దూర్వాయుగ్మం పూజ యామి। ఈశపుత్రాయనమః దూర్వాయుగ్మం పూజ యామి। సర్వసిద్ధిప్రదాయకాయనమః దూర్వాయుగ్మం పూజయామి। ఏకదంతాయనమః దూర్వా యుగ్మం పూజమామి। ఇభవక్త్రాయనమః దూర్వా యుగ్మం పూజయామి। మూషికవాహనాయనమః దూర్వాయుగ్మం పూజయామి। కుమారగురవేనమః దూ ర్వాయుగ్మం పూజయామి।

**ధూపం:** శ్లో ॥ వనస్పత్యుర్ భవేర్దివ్యై: నానాగంధై: సుసంయుత: । ఆఘ్రేయ స్సర్వ దేవానాం ధూపోయం

**ప్రతిగృహ్యతాం॥ ఓం శ్రీ**

మహాగణాధిపతయే నమః ధూప మాఘ్రా పయామి (సాంబ్రాణి /ఊదొత్తులు వెలిగించాలి) ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి (పళ్ళెం లో నీరు విడువవలెను)

దీపం: శ్లో॥ సాజ్యంత్రివర్తి సంయుక్తం వహ్నినాయోజితం ప్రియం గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహం భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే త్రాహిమాం నరకద్ఘోరా దివ్యజ్యోతి ర్నమోస్తుతే॥ ఓం శ్రీ మహాగణాధిపతయే నమః దీపందర్శయామి॥(దీపం ముందు అక్షింతలు వేసి నమస్కరించాలి) ధూప దీపానంతరం శు ద్ధఆచమనీయం సమర్పయామి।

నైవేద్యం: శ్లో॥ ఓం భూర్భువస్సువ:। ఓం తత్సవితుర్వరేణ్యం। భర్గోదేవస్య ధీమహి। ధియోయోనః ప్రచోదయాత్॥

శ్లో॥ (పగలైనచో)సత్యంత్వర్తేన పరిషించామి। (రాత్రిఅయినచో)ఋతంత్వాసత్యేన పరిషించామి। అమృతమస్తు అమృతోపస్తరణమసి॥ (పుష్పంతో నైవేద్యమునకు ఉంచిన పదార్థములపై ఉదకం జల్లి నైవేద్యం సమర్పిస్తూ) ఓంప్రాణాయస్వాహా, ఓం అపానాయస్వాహా, ఓంవ్యానాయస్వాహా, ఓం ఉదానాయస్వాహా, ఓం సమానాయ స్వాహా (అనితిరిగి ఉదకం జల్లి)మధ్యేమధ్యే పానీయం సమర్పయామి, అమృతాపిధానమసి, ఉత్తరా పోశనం సమర్పయామి, హస్తౌ ప్రక్షాళయామి, పాదౌప్రక్షాళయామి (అనిచెప్పాలి). (కొబ్బరి కాయకు నారికేళం అనియు, అరటిపండుకు కదళీఫలం అనియు, బెల్లంనకు గుడం అనియు ,పెసరపప్పును ముద్గసూపం అనాలి).

తాంబూలం: శ్లో॥ పూగీఫలైశ్చ కర్పూరైర్నాగవల్లీ దళైర్యుతంముక్తాచూర్ణసమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం।ఇతి తాంబూలం సమర్పయామి. (ఒకటి లేదా మూడు ఆకులు,ఫలం,దక్షిణ పెట్టాలి).

శ్లో॥ ఓం గణానాం త్వాగణపతిగ్ హవామహే కవిం కవీనాముపవశ్రవస్తమమ్। జ్యేష్ఠరాజం బ్రహణాం బ్రహ్మణస్పత అనశృణ్వన్నూతిభిస్సీద సాధనమ్॥ సుముఖశ్చై ఏకదంతైశ్చ కపిలౌగజకర్ణక:, లంబో దరశ్చవికటో విఘ్నరాజో గణాధిపా:, ధూమకేతుర్గణాధ్యక్ష: ఫాలచన్ద్రో గజానన:, వక్రతుండ:శూర్పకర్ణో హేరమ్బ: స్కంధపూర్వజ:- ఇతి సువర్ణమంత్రపుష్పం సమర్పయామి.

**క్షమాపణ:** ఆయుర్దేహి, యశో దేహి, శ్రియం సౌఖ్యంచ, దేహిమే పుత్రాన్ పౌత్రాన్, ప్రపౌత్రాంశ్చ దే దేహిమే, గణనాయక:,మంత్రహీనం క్రియాహీనం భక్తి హీనం గణాదిప యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే॥

**ధారాదత్తం:** అనయా ధ్యానా వాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్సర్వాత్మక: శ్రీ గణాధిపతి దేవతా స్సుప్రీతా స్సుప్రసన్నా వరదా భవంతు (అక్షింతలు నీళ్ళు పళ్ళెంలో వదలాలి)

శ్లో ॥ సహస్ర పరమాదేవి శతమూలా శతాంకుర సర్వగ్ం హరతుమేపాపాం దూర్వాదుస్వప్ననాశని శ్రీగణాధిపతి దేవతా ప్రసాదం శిరసా గృహ్ణామి.(పూజచేసిన అక్షింతలు, పువ్వులు శిరస్సుపై వేసుకొనవలెను.

(ఈ క్రింది మంత్రముతో విఘ్నేశ్వరుని తూర్పువైపుగాని, ఉత్తరం వైపుగాని కదిపి వదలి వేయవలెను)

**మం॥** యజ్ఞేన యజ్ఞమయజన్త దేవా:। తాని ధర్మాణి ప్రథమాన్యాసన్। తేహనాకం మహిమానస్స చంతే। యత్రపూర్వే సాధ్యాస్సంతిదేవా:॥ గణపతిం యధాస్థానం ఉద్వాసయామి. శోభనార్థే పునరాగమనాయచ. వినాయకాయనమః నమస్తుభ్యం గణేశాయనమస్తే విఘ్ననాశన ఈప్సితంమే వరం దేహి పరత్రచ పరాంగతి (పూజచేసిన పువ్వు తలమీద ధరించాలి)

**నీరాజనం** : శ్లో॥ ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూరశకలైస్తథా, నీరాజనం మయాదత్తం గృహాణ వరదో భవ, నిరాజనం సమర్పయామి॥ (హారతి చూపించాలి)

**ప్రార్థన** : వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ నిర్విఘ్నం కురమే దేవ సర్వకార్యేషు సర్వదా, వాయనదానం॥ గణేశ ప్రతిగృహ్ణాతు గణేశో వైదదాతిచ, గణేశస్తారకో ద్వాభ్యాం గణేశాయ నమో నమః ప్రతిగ్రహమంత్ర వినాయకస్య ప్రతిమాం వస్త్రయుగ్మ సమన్వితాం, తుభ్యం దాస్యామి విప్రేంద్ర యథోక్తఫలదో భవ ప్రతిమా దానం॥

ప్రసీద దేవదేవేశ ప్రసిద్ధ గణనాయక, ప్రదక్షిణం కరోమి త్వాం ఈశపుత్ర నమోస్తుతే॥

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ. పదేపదే ప్రదక్షిణ నమస్కారాన్సమర్పయామి॥ యశ్యస్మృత్యాచ నామోక్త్యా తవః పూజాక్రియాదిషు॥ న్యూనం సంపూర్ణతాం యాంతి సద్యోవందే తమ మచ్యుత వరదో భవంతు॥ పూజా విధానం సంపూర్ణం.

శ్రీ గణేశ జయగణేశ జయ జయ గణేశ ఓం గం గణపతయే నమః

## శ్రీ వినాయక వ్రత కథ
## గణపతి జననము:

సూతమహర్షి శౌనకాది మునులకు ఇట్లు చెప్పిరి. గజముఖుడైన అసురుడొకడు తన తపస్సుచే శంకరుని మెప్పించి కోరరాని వరము కోరినాడు. తనను ఎవరూ వధింపజాలని శక్తినిమ్మని, శివుడు తన ఉదరమునందే నివసించవలెనని కోరినాడు. ఆ ప్రకారము శివుడు అతడి కుక్షియందు బందీ అయినాడు. అతడు అజేయుడైనాడు. భర్తకు కల్గిన ఈ స్థితి పార్వతీదేవికి చాలా దుఃఖ హేతుకమైనది. జగత్తుకు శంకరుడు లేని స్థితి యది. జగన్మాతయగు పార్వతి భర్తను విడిపించు ఉపాయమునకై విష్ణువు నర్థించినది. విష్ణువు గంగిరెద్దువాని వేషము ధరించినాడు. నందీశ్వరుని గంగిరెద్దుగా వెంటతీసుకొని వెళ్ళాడు. గంగిరెద్దునాడించి గజముఖాసురుని మెప్పించినాడు. గజముఖాసురుడు ఆనందముతో 'ఏమి కావలయునో కోరుకోమన్నాడు.' విష్ణుదేవుని వ్యూహము ఫలించినది. నీ ఉదరమునందున్న శివుని కొరకై ఈ నందీశ్వరుడు వచ్చినాడు. శివుని నందీశ్వరుని వశము చేయుమన్నాడు. గజముఖాసురునికి శ్రీహరి వ్యూహమర్థమయింది. తనకు అంత్యకాలము దాపురించినదని గుర్తించినాడు. అయినా మాట తప్పుట కుదరదు. కుక్షియందున్న శివుని ఉద్దేశించి ప్రభూ శ్రీహరి ప్రభావమున నా జీవితము ముగియుచున్నది.

నాయనంతరం నా శిరస్సు త్రిలోక పూజితమగునట్లు నాచర్మమును నిరంతరము నీవు ధరించునట్లు అనుగ్రహించవలసింది అని ప్రార్థించి తన శరీరమును నందీశ్వరుని వశము చేశాడు. నందీశ్వరుడు యుదరమును చీల్చి శివునికి అందుండి విముక్తి కలిగించినాడు. శివుడు గజాముఖాసురుని శిరమును, చర్మమును తీసుకొని స్వస్థానోన్ముఖుడైనాడు. అక్కడ పార్వతి భర్త రాకను గురించి విని పరమానందముతో భర్తకు స్వాగతము పలుకుటకై సన్నాహమందున్నది. తనలో తాను ఉల్లసిస్తూ, స్నానాలంకారముల ప్రయత్నములో తనకై ఉంచిన నలుగుపిండితో పరధ్యానముగా ఒక ప్రతిమను చేసింది. అది చూడముచ్చటైన బాలుడిగా కనిపించినది. దానికి ప్రాణ ప్రతిష్ట చేయవలెనని నిపించినది. అంతకు పూర్వమే ఆమె తన తండ్రియగు పర్వతరాజు ద్వారా గణేశమంత్రమును పొందింది. ఆ మంత్రముతో ఆ ప్రతిమకు ప్రాణప్రతిష్టచేసింది.

ఆ దివ్యసుందర బాలుని వాకిట నుంచి, తన పనులకై లోనికి వెళ్ళింది. శివుడు తిరిగి వచ్చాడు. వాకిట ఉన్న బాలుడు అతనిని అభ్యంతర మందిరములోనికి పోనివ్వక నిలువరించినాడు. తన మందిరమున తనకే అటకాయింపా! శివుడు రౌద్రముతో ఆ బాలుని శిరచ్ఛేధము చేసి లోనికేగినాడు. జరిగిన దానిని విని పార్వతి విలపించింది. శివుడు చింతించి వెంటనే తన వద్ద నున్న గజముఖాసురుని శిరమును ఆ బాలుని మొండెమునకు అతికి ఆ శిరమునకు శాశ్వతత్వమును, త్రిలోకపూజనీయతను కలిగించాడు. గణేశుడు గజాననుడై శివపార్వతుల ముద్దుల పట్టియైనాడు. విగతజీవుడైన మూషికాసురుడు అనింద్యుడై మూషికరూపమున వినాయకుని వాహనమై శాశ్వత స్థానము పొందాడు.

గణపతిని ముందు పూజించాలి: గణేశుడు అగ్రపూజనీయుడు. ఆది దేవుడు విఘ్నేశ్వరుడు కాని ప్రకృతి గజాననమూర్తి మాటేమిటి? ఈ గజాననునికి ఆ స్థానము కలుగవలసి ఉంది. శివుని రెండవ కుమారుడైన కుమారస్వామి తనకు ఆ స్థానమును కోరినాడు. శివుడు ఇరువురికి పోటీపెట్టినాడు. మీలో ఎవరు ముల్లోకముల లోని పవిత్రనదీ స్నానాలు చేసి ముందుగా నావద్దకు వచ్చెదరో వారికి ఈ ఆధిపత్యము లభిస్తుందన్నాడు. కుమారస్వామి వేగముగా, సులువుగా సాగివెళ్లాడు. గజాననుడు మిగిలి పోయాడు. త్రిలోకముల పవిత్రనదీస్నాన ఫలదాయకమగు ఉపాయమర్థించినాడు. వినాయకుని బుద్ధిసూక్ష్మతకు మురిసిపోయిన పరమశివుడు అట్టిఫలదాయకమగు నారాయణమంత్రమును అను గ్రహించాడు. నారములు అనగ జలములు. జలములన్నీయు నారాయణుని ఆధీనాలు. అనగా ఆ మంత్ర అధీనములు, మంత్ర ప్రభావముచేత ప్రతీ తీర్థస్నానమందును కుమారస్వామి కన్నా ముందే వినాయకుడు ప్రత్యక్షముగా కాజొచ్చాడు. వినాయకునికే ఆధిపత్యము లభించింది.

చంద్రుని పరిహాసం: గణేశుడు జ్ఞానస్వరూపి, అగ్రపూజనీయుడు, జగద్వంద్యుడూ, ఈ విషయమును విస్మరించిన చంద్రుడు వినాయకుని వింతరూపమునకు విరగబడి నవ్వాడు. (చంద్రుడు మనస్సుకు సంకేతము) ఫలితముగా లోకమునకు చంద్రుడనుసరణీయుడైనాడు. అతని మాన్యత నశించింది. నింద్యుడయి నాడు. అతడిపట్లలోకము విముఖత వహించాలి. అనగా తనని చూడరాదు. చూచిన యెడల అజ్ఞానముతో నింద్యుడయినట్లే. లోకులు కూడా అజ్ఞానులు, నింద్యులు అవుతారు. నిందలకు గురియౌతారు. చంద్రునికి కలిగిన శాపము లోకమునకు కూడా శాపమైనది. లోకులు చంద్రుని చూడకుండుటెట్లు? నీలాపనిందలమధ్య సవ్యముగా సాగుట ఎట్లు? చంద్రుడు జరిగిన పొరపాటుకు పశ్చాత్తాపము చెందాడు. లోకులును ఈ శాపము నుండి విముక్తికై దేవదేవుని అర్థించినాడు.

కరుణామయుడగు ఆ దేవుడు విముక్తికై ఉపాయము సూచించినాడు. భాద్రపద శుద్ధచవితి నాడు తన పూజచేసి తన కథను చెప్పుకొని అక్షతలు శిరమున ధరించిన యెడల నిష్కళంక జీవితములు సాధ్యమగునని అనుగ్రహించినాడు. ఇది ఎల్లరికి విధియని వక్కాణించబడినది. దీనిలో ఏమరుపాటు ఎంతటి వారికైనా తగదని శ్యమంతకమణ్యో పాఖ్యానము ద్వారా మరింత స్పష్టము చేయబడినది.

**చంద్రదర్శనం - నీలాపనింద:**

ఒకానొక వినాయక చతుర్థి సందర్భమున శ్రీ కృష్ణపరమాత్మ పాలలో చంద్రబింబమును చూచుట సంభవించినది. దాని దుష్ఫలితము ఆయనకు తప్పలేదు. సత్రాజిత్తను నాతడు సూర్యోపాసనచే శ్యమంతకమను మణిని సంపాదించాడు. దినమునకు ఎనిమిది బారువులు బంగారము నీయగల మణియది. అంతటి శక్తివంతమైన మణిపరిపాలకుని వద్ద ఉండదగినదని ధర్మజ్ఞుడగు శ్రీ కృష్ణుడు భావించాడు. ఆ విషయము సత్రాజిత్తునకు సూచించాడు. అతనికి ఆ సూచన రుచించలేదు. అనంతరము సత్రాజిత్తు తమ్ముడగు ప్రసేనుడు విలాసముగా ఆ మణిని ధరించి వేటకై అడవికి వెళ్ళినాడు. అది అతనికి నాశనహేతువైనది. ఆ మణిని చూచి మాంసఖండమని భ్రమించిన సింహమొకటి అతడిని వెంటాడి చంపి మణిని నోటకరుచుకొని పోయినది. నిజము తెలియని సత్రాజిత్తు మణి ప్రలోభముతో శ్రీ కృష్ణుడే తన తమ్ముని చంపి అపహరించాడని అనుమానించి నిందపాలుచేశాడు. ఆ నింద బాపుకొనుట శ్రీ కృష్ణునికి కర్తవ్యమైనది. అడవిలో అన్వేషణ సాగించాడు. ఒక చోట ప్రసేనుని కళేబరము కనిపించింది. అంతట కనిపించిన సింహపు కాలిజాడల వెంట సాగివెళ్ళాడు. ఒక ప్రదేశమున సింహము, భల్లూకము పోరాడిన జాడలు కనిపించాయి. శ్రీ కృష్ణుడు భల్లూకపు కాలిజాడల వెంట వెళ్ళాడు. అవి ఒక గుహలోకి వెళ్ళాయి. గుహలో ఒక బాలికయున్న ఊయల తొట్టికి మణివేలాడగట్టబడి ఉన్నది. శ్రీ కృష్ణుడు ఆ మణిని అందుకున్నాడు. ఇంతలో భయంకరముగా అరచుచు ఒక భల్లూకం అతనిపై బడింది. భీకర సమరం సాగింది. ఒక దినముకాదు రెండు దినములు కావు ఇరువది దినములు. క్రమంగా ఆ భల్లూకమునకు శక్తి క్షీణించజొచ్చింది.

**శ్యమంతకమణి - సత్య భామామణి:** అది సామాన్యభల్లూకముకాదు. మహాభక్తుడు, శక్తిమంతుడైన జాంబవంతుడు. రామాయణ కాలము నాటి ఆ జాంబవంతుడు కర్మబంధములు విడివడక నిలిచియున్నాడు. అజేయుడాతడు. ఎవరివల్లను అతడు క్షీణబలుడగు ప్రశ్నేలేదు. ఒక్క శ్రీ రామచంద్రుని వల్లనే అది సాధ్యము. ఈ విషయం తెలిసిన జాంబవంతుడు తాను ఇన్ని దినములు పోరాడుతున్నది శ్రీ రామ చంద్రునితోనేనని గుర్తించి స్తోత్రముచేయ నారంభించినాడు. ఇది త్రేతాయుగపు గాథ. ఇది ద్వాపర యుగము. ఆ యవతారములో జాంబవంతుని సేవలకు మెచ్చిన శ్రీ రామచంద్రుడు ఒక వరము కోరు కొమ్మనగా అవివేకముతో జాంబవంతుడు స్వయముగా శ్రీరామచంద్రునితో ద్వంద్వ యుద్ధమును కోరినాడు. ఇది శ్రీరామకార్యము గాదు కాన అపుడు నెరవేరలేదు. అవివేకముతో కోరిన జాంబవంతునకు దీర్ఘకాల కర్మపరిపక్వమయినది. నేడీ రూపమున ఆ ద్వంద్వ యుద్ధము సంఘటిల్లింది. అవివేకము వైదొలగినది. అహంభావము నశించినది. శరీరము శిథిలమయినది. జీవితేచ్ఛ నశించింది. శ్రీ కృష్ణపరమాత్మ రూపమున తన్ననుగ్రహించిన ఆ శ్రీ రామచంద్రునకు ప్రణమిల్లి ఆ మణిని, ఆ మణితోపాటు తన కుమార్తె జాంబవతిని అప్పగించి కర్మబంధ విముక్తి పొందాడు జాంబవంతుడు. శ్రీ కృష్ణుడు మణిని తీసుకుని నగరమునకు వెళ్ళి పురజనులను రావించి జరిగిన యదార్థమును వివరించి నిందబాపుకున్నాడు. నిజము తెలిసిన సత్రాజిత్తు కూడా పశ్చాత్తాపము చెంది మణిని తన కుమార్తెయగు సత్యభామను శ్రీ కృష్ణునికిచ్చి వివాహము చేశాడు. ధర్మజ్ఞుడగు కృష్ణుడు మణిని నిరాకరించి సత్యభామను స్వీకరించాడు. వినాయక వ్రతముచేయక, చంద్ర బింబము చూచుట వలన జరుగు విపరీతమును స్వయముగా అనుభవించిన శ్రీ కృష్ణపరమాత్మ లోకుల యెడల పరమదయాళు వై భాద్రపద శుద్ధ చవితినాడు వినాయకుని యథాశక్తి పూజించి ఈ శ్యమంతకమణి కథను అనగా అందలి హితబోధను చెప్పుకొని, గణేశతత్వము పట్ల భక్తివిన యములతో శిరమున అక్షతలు ధరించిన ఎడల నాడు చంద్ర దర్శనము చేసినను, నిష్కారణ నిందా భయముండదని లోకులకు వరము ఇచ్చినాడు. అది మొదలు మనకు శ్యమంతకమణి గాథను వినుట సంప్రదాయమైనది.

**(కథాక్షతలు ధరించిన యెడల నీలాపనిందలు తొలగును తప్పక అక్షతలు వేసుకోండి)**

**సమాప్తం**

# ఉద్యోగ సంఘాల ముఖ్య మంత్రి ఇల్లు ముట్టడి పై పటిష్టమైన బందోబస్త్



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ సి.పి.యస్ ఉద్యోగుల సంఘాలుసెప్టెంబర్ 01.వ తేదీన ఛలో విజయవాడ ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడికి పిలుపునిచ్చి మరల 11.తేదికి మార్చిన నేపథ్యంలో జిల్లాలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పటిష్టం గా చేపడుతున్నట్లు జిల్లా ఎస్పి విద్యా సాగర్ నాయుడు పేర్కొన్నారు. పార్వతీపురం జిల్లాలో బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఐ.పి.ఎస్., ఉద్యోగులందరూ శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీసు వారికి సహకరించాలి.చట్ట ఉల్లంఘనకు పాల్పడినా, కుట్రపూరిత వ్యాఖ్యలు చేసినా,ఉద్యోగులను రెచ్చగొట్టే విధంగా ప్రేరేపించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా కార్యాచరణ రూపొందించినా , చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. జిల్లా ఎస్పీ శ్రీ విద్యాసాగర్ నాయుడు, ఐ.పి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని నిరసనగా ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగ సంఘాలు 01.వ తేదీన తలపెట్టిన ఛలో విజయవాడ మరియు ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడి కార్యక్రమాలకు ఎటువంటి అనుమతులు లేవు. అధేవిధంగా 11.వ తేది న తలపెట్టిన కార్యక్రమానికి కూడా ఎటువంటి అనుమతులు లేవు. కనుక శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ఖచ్చితమైన సమాచారం ఉన్నందున ఇప్పటికే ముందస్తు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు.. పోలీసు వారి నోటీసులను ఉల్లంఘించినా, కుట్రపూరిత వ్యాఖ్యలు చేసినా, ఉద్యోగులను రెచ్చగొట్టే విధంగా ప్రేరేపించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా కార్యాచరణ రూపొందించినా, తాధుపరి తీసుకొనే క్రిమినల్ చర్యలుకు బాధ్యులు అవుతారన్నారు.

రైల్వే స్టేషన్, బస్టాండ్లలలో ముఖ్యమైన ప్రదేశాలలో పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడమైనది, చెక్ పోస్టులు, పికెట్లు మరియు వాహన తనిఖీలు ఏర్పాటు చేయడమైనదన్నారు. పోలీసువారికి సహకరించవలసిందిగా కోరుతున్నాము .కావున ఉద్యోగ సంఘాలు అందరూ అనుమతిలేని ఈ కార్యక్రమంలో పాల్గొనరాదని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని కోరుతున్నామన్నారు.

# ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటు



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లాలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటు జరిగింది.

ఈమేరకు పార్వతీపురం లో జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం సూచన మేరకు విజయనగరం జిల్లా అధ్యక్షులు మువ్వల అమర్ నాథ్ సమక్షంలో పార్వతీ పురం మన్యం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది ఇందులో భాగంగా జిల్లా కార్యవర్గంతో పాటు మన్యం జిల్లాలో గల మండల శాఖలో ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో మన్యంజిల్లా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. సంఘం బలోపేతానికి సభ్యులు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం అధ్యక్షులుగా తాడంగి తిమ్మరుసు అధ్యక్షులుగా జన్ని పైడిరాజు ,ప్రధాన కార్యదర్శిగా తాడంగి సత్యన్నారాయణ, సహద్యక్షులుగా వాటక చక్రపాణి, సహాయ కార్యదర్శిగా గౌడ్ సురేష్ కుమార్, కోశాధికారిగా కొన గంగరాజు, మీడియా ఇంఛార్జి గా కొండ తామర జయన్న ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో విజయ నగరం జిల్లా అధ్యక్షుని తో పాటు మీడియా ఇంఛార్జి మేకల సత్యనారాయణ సహాధ్యక్షులు ముగడ సింహాచలం జిల్లా కార్యదర్శులు యడ్ల సూర్య నారాయణ వాటక చక్రపాణి పార్వతీపురం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోల గంగయ్య గౌడ్ చంద్ర శేఖర్కురుపాం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోలక కిషోర్ బిడ్డిక ప్రసాద్ గుమ్మ లక్ష్మీ పురం పాదవాక విశ్వేశ్వర రావు తాడంగి సత్యనారాయణ మక్కువ ప్రధాన కార్యదర్శి కర్ర శంకర్ రావు సాలూరు పాచిపెంట జియ్యమవలస కొమరాడ గరుగుబిల్లి మండల ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అలజంగి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): సీతానగరం మండలం పెదభోగిలి పంచాయతీ కేంద్రంలో ఎల్ వి ఆర్ సేవా సంస్థ అధ్యక్షులు, గ్రామ ఉప సర్పంచ్ కే అరవింద్ కుమార్ సమకూర్చిన మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతులు మీదుగా మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సమక్షంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందువుల పండుగలో ప్రధాన పండుగ అయిన వినాయక చవితి సందర్భంగా కాలుష్య రహిత మట్టి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని ఆ అది దేవుని చల్లని దీవెనలు అందరికీ ఉండాలి అని ప్రజలంతా కలిసి సంతోషంగా పండుగ జరుపుకోవాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి తమ ఆహ్వానాన్ని మన్నించి పిలవగానే ఎన్ని కార్యక్రమాలు ఉన్నప్పటికీ విచ్చేసిన ఎమ్మెల్యే కి అరవింద్ నాయకులు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు మామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బి శ్రీరాములు నాయుడు, బి చిట్టిరాజు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి ఈశ్వరనారాయణ, వైసిపి సీనియర్ నాయకులు ఆర్వీ, ఏం ధనం, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన జనసేన పార్టీ నాయకులు



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పట్టణ పాత బస్టాండ్ లో మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా జనసేన పార్టీ నాయకులు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు చందక అనిల్ కుమార్, గొర్లి చంటి, రెడ్డి కరుణ, వంగల దాలినాయుడు, బంటు శిరీస్, రాజాన రాంబాబు, నెయ్యగాపుల సురేష్, గంగిరెడ్ల జగదీష్, మండల శరత్, నర్సిపురం మణి, వంగలపూడి నాని, మానేపల్లి ప్రవీణ్, వీర మహిళ గోవిందమ్మ, సిరిపురపు గౌరీ శంకర్ తదితరులు మాట్లాడుతూ జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే రక్తదానం, వస్త్రదానం చేయడం జరిగిందని వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక్ విగ్రహాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలని పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, తిరుమలరెడ్డి వంశీ, బూర్ల కిరణ్, తదితర జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# మామిడిపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): సాలూరు మండలం మామిడిపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర పాల్గొన్నారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల, మహిళల, రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. అర్హత ఉంటే పథకాలు గడప వద్దకే వస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి గడపకు వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కర పత్రాలను ప్రజలకు ఉప ముఖ్యమంత్రి అందజేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. పేదల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు ఆదుకుంటుందని, పేదలందరికీ ఇల్లు అందించాలనే సంకల్పంతో రాష్ట్రంలో లక్షల ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ గృహాలను నిర్మించుకొని సొంత ఇంటి యజమాని కావాలని ఆయన తెలిపారు. పేదలు విద్యకు దూరం కాకూడదు అని అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన కార్యక్రమాలను ప్రవేశ పెట్టి ఎంత మంది పిల్లలు ఉన్నా వారందరికీ ఈ కార్యక్రమాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఉన్నత చదువులు చదివే వారికి విద్యా దీవెన క్రింద పూర్తిస్థాయి ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించడం జరుగుతుందని, విద్యార్థుల వసతి కొరకు ఏడాదికి 20 వేల రూపాయల వరకు అందిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జగన్ పరిపాలనను కొనసాగిస్తున్నారని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రోజు రోజుకు నిత్య నూతనంగా సాగుతోంది. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటూ తమకు అందినవి, కావలసినవి తెలియజేస్తున్నారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గణపతి నేర్పే పాఠాలెన్నో

బొజ్జగణపయ్య.... తొలిపూజలందుకునే దైవం. ఏ పని ప్రారంభించినా ముందుగా గణపతి పూజ చెయ్యాల్సిందే. తలచిన పని నిర్విఘ్నంగా సాగాలంటే ఆ విఘ్ననాయకుడి అనుగ్రహం తప్పనిసరి. అమ్మచేతిలో పసుపుముద్దగా అవతరించి, నేటికీ పసుపు గణపతిగా మనందరి పూజలందుకుంటున్న గణపతిస్వామి కేవలం విఘ్ననివారకుడు మాత్రమే కాదు.....విద్యాప్రదాత కూడా. అందుకే, "కోరినవిద్యలకెల్ల ఒజ్జయై యుండెడి పార్వతీ తనయ, ఓయి! గణాధిప నీకు మ్రొక్కెదన్" అంటూ భక్తకోటి గణపతిదేవరకు అంజలి ఘటిస్తుంది. అంతేకాదు. ఆ స్వామినుంచి నేర్చుకోవాల్సి అంశాలు మరెన్నో ఉన్నాయి.

చెదరని కర్తవ్యదీక్ష: పుట్టీపుట్టగానే మహత్తరమైన కార్యభారం వినాయకుడి మీద పడింది. తండ్రి శివయ్య రాక్షససంహారం చేసి విజయుడై వస్తున్నాడు. భర్తకు విజయహారతులు ఇవ్వటం కోసం తయారవుతూ స్నానానికి వెళ్లింది. తల్లి పార్వతీదేవి. ఈలోగా వాకిలిద్ద కాపలా ఉండమని చెప్పింది. అమ్మ ఆజ్ఞను శిరసావహించి, వాకిలిద్ద కాపలాగా నిలబడ్డాడు వినాయకుడు. ఇంతలో, శివయ్యరానే వచ్చాడు. రావటంతోనే నేరుగా ఇంట్లోకి ప్రవేశించబోయాడు. నా ఆజ్ఞలేకుండా లోపలికి వెళ్తున్నావు. ఎవరయ్యానీవు? నీకు ప్రవేశం లేదంటూ అడ్డగించాడు పుత్రుడు. వచ్చినవాడు తన తండ్రి అని తెలియదు బాలగణపయ్యకు. ఆయనకు తెలిసిందల్లా అమ్మమాట వినటమే. తల్లి ఆజ్ఞ కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడటమే.సాక్షాత్తు తండ్రే వచ్చినా అడ్డగించాడు. పాపం! శివయ్యకు అతడు తన బిడ్డే అని తెలియదు. తన ఇంట్లోకి వెళ్లద్దంటూ తననే అడ్డగిస్తున్నాడనే కోపంతో బాలుడి శిరస్సు ఖండించాడు. ఘోరం జరిగింది. బిడ్డను తండ్రే వధించాడు. కర్తవ్యనిర్వాహణలో ప్రాలకు తెగించి అయినా సరే విధి నిర్వహణ చెయ్యాలనే సందేశాన్ని గణపయ్య మనకు ఈ విధంగా అందించాడు. అందులోనూ, తల్లి అజ్ఞను పాటించటం కోసం తండ్రిని సైతం ఎదిరించాడు. మాతృభక్తి కలిగి ఉండటమే కాదు, మాతృవాక్యపరిపాలన ఎలా చెయ్యాలో, తల్లిపట్ల ఎంతటి విధేయత కలిగి ఉండాలో ఆచరించి చూపించాడు స్వామి. ఎటువంటి కష్టాలు వచ్చినా కర్తవ్యాన్ని మరిచిపోకూడదు. గణపయ్య మనకు నేర్పిస్తున్న మొదటిపాఠం ఇది.

తల్లిదండ్రుల మీద భక్తి: గణాధిపతి పదవి కోసం అన్నదమ్ములమధ్య పోటీ ప్రారంభమైంది. మయూరవాహనాన్ని అధిష్టించి స్కందుడు ముక్కోటితీర్థాల్లో పుణ్యస్నానం చెయ్యటానికి బయల్దేరాడు. అన్న కన్నా ముందుగా, ఇక, గణపయ్య పరిస్థితి.....భారీవిగ్రహం కలవాడు కావటం వల్ల వేగంగా కదల్లేడు. పోనీ,వాహనం మీద వెళ్లొచ్చు కదా అంటే, ఆ వాహనమేమో మూషికమైంది. అంతపెద్ద లంబోదరుడు ఇంత చిన్న వాహనాన్ని ఎక్కి ఎలా ముల్లోకాలు తిరిగి రాగలడు? మరి, సమస్య ఎలా పరిష్కారం అవుతుంది? తాను విజయం సాధించడం ఎట్లా? గణపయ్య ఆలోచించాడు. తల్లిదండ్రులు సకలదేవతాస్వరూపులని చదువుకున్నాడు. ఆ సంగతి జ్ఞాపకం వచ్చింది. చెక్కుచెదరనిభక్తితో తల్లిదండ్రులను సేవించాడు. వారికి ప్రదక్షిణ నమస్కారాలు చేశాడు. అంతే...! ముల్లోకాల్లోని పుణ్యతీర్థాల్లో స్నానం చేసిన ఫలితాన్ని పొందాడు. ఈ ఘట్టంద్వారా అద్భుతమైన సందేశం మనకు అందుతుంది. అమాన్నాలమీద ప్రేమ ఉందంటే సరిపోదు. ఆ విశ్వాసం ఆచరణలోకి రావాలి. వారు దైవాలనే విషయంలో రెండో అభిప్రాయానికి తావు ఇవ్వకూడదు. త్రికరణశుద్ధిగా మాతాపితరులను సేవించాలి. ఆ ఫలితంగా ఎంత గొప్ప విజయం లభిస్తుందో తాను స్వయంగా ఆచరించి, అనుభవించి చూపించాడు గణపయ్య. అంతేకాదు....కష్టాలు ఎదురైన సమయంలో మాన ఆలోచన ఎలా ఉండాలో కూడా ఈ ఇతివృత్తం మనకు బోధిస్తుంది. సాధారణంగా అసాధ్యమైన కష్టం గణపతికి వచ్చింది. ఊహించని కష్టానికి కుంగిపోలేదు. తనకు ఉన్న పరిమితమైన వనరుల్ని వినియోగించుకుని విజయంసాధించాడు. ఈ నేర్పరితనం, ఆలోచనల్లో వైవిధ్యం, వైదుష్యం, సమయస్ఫూర్తి. ఇవన్నీ గనపయ్య నేర్పే రెండోపాఠం.

ఆత్మసౌందర్యం, క్షమాగుణం:గణాధిపత్యం లభించాక, ముల్లోకాలనుంచి భక్తులు సమర్పించిన ప్రసాదాలు ఆరగించి, ఆయాసపడుతూ, సంధ్యాసమయంలో తల్లిదండ్రులకు నమస్కరించటానికి బయలేరాడు గణపయ్య. విపరీతమైన కాయం కావటంతో చాలా ఇబ్బంది పడుతున్నాడు. అది చూసి నవ్వాడు శివుడి తలపై ఉన్న చంద్రుడు. ఫలితంగా అతడిని చూసినవారికి నీలాపనిందలు వస్తాయనే శాపం పొందాడు. ఆ తర్వాత శాపానికి ఉపసంహారం కూడా వచ్చింది, అది వేరే సంగతి. చంద్రుడు చేసిన అపహాస్యం అతడికి చేటు తెచ్చింది. కానీ, గణపయ్యను లోకారాధ్యుడిని చేసింది. ఇందుకు కారణం, గణపతి ఆత్మసౌందర్యం. భౌతికరూపానికి నిండుదనం చేకూర్చేది ఆత్మసౌందర్యం మాత్రమే అనే నానుడిని అక్షరసత్యం చేసి, నిరూపించాడు. ఆ స్వామి. తనను అపహాస్యం చేసిన చంద్రుడిని క్షమించి, శాపాన్ని ఉపసంహరించాడు. అతడిని ఒక్కమాట కూడా దూషించలేదు. సమున్నతమైన క్షమాగుణం ప్రదర్శించాడు. మనిషి అలవర్చుకోవల్సిన ఉత్తమగుణాన్ని పాఠంగా ఈ ఇతివృత్తం ద్వారా అందించాడు లంబోదరుడు. విద్యవల్ల మనిషికి అధికసౌందర్యం లభిస్తుందని ఆర్షవాక్యం. అన్ని విద్యలకు అధిపతిగా ఉన్న గణపతి అనంతమైన సౌందార్యానికి నిలయంగా మారాడు. మనిషికి గౌరవమర్యాదలు, ఆదరణ లభించేవి అతని వ్యక్తిత్వంవల్ల మాత్రమేగానీ, భౌతికసౌందర్యంవల్ల కావనే పాఠాన్ని ఈ విధంగా బోధించాడు గజముఖదేవుడు.

దీక్ష. దక్షత: వ్యాసమహర్షి మహాభారతాన్ని రచించాలని సంకల్పించాడు. కానీ, తాను శ్లోకం చెప్పే వేగాన్ని అందుకుని రాయగలిగిన వ్రాయసకాడు కావాలని ఆలోచించాడు. గణపయ్య కన్నా వేగంగా రాయగలిగిన వ్యక్తి మరొకడు లేడని అందరూ తీర్మానించారు. గణపతి కూడా 'సరే' అన్నాడు. అయితే, వ్యాసుడు ఒక షరతుపెట్టాడు. నేను చెప్పిన ప్రతిశ్లోకాన్నీ పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే రాయాలన్నాడు. ఒప్పుకున్నాడు గణపయ్య. వ్యాసుడు చెబుతున్నాడు. గణపయ్య రాస్తున్నాడు. పంచమ వేదమైన మహాభారతం అవతరించింది. జాతికి మహోపకారం జరిగింది. ఇంతటి ఘనత వెనకాల గణపయ్య అందించిన స్ఫూర్తిని మనం అందుకొకపోతే గణపతి ఆరాధనకు అర్థం ఉండదు. మహాభారతరచన ఒక మహాయజ్ఞం. తనువు, మనసు బుద్ధి... అన్నీ



ఏకకాలంలో ఏకీకృతంగా పనిచెయ్యాలి. ఏమాత్రం ఏమరుపాటు పనికిరాదు. ఏ చిన్నపొరపాటు జరిగినా మహోన్నతసంకల్పం వీగిపోతుంది. ఇదంతా జరగాలంటే, మనిషికి సన్నద్ధత కావాలి. తాను ఈ పని చెయ్యగలను అనే ధృఢదీక్షకావాలి. పని మొదలు పెట్టాక వచ్చే ఆటంకాలు చూసి బెదరిపోకూడదు. చివరిదాకా నిలవాలి. అప్పుడే గొప్ప విజయాన్ని సాధించటం కుదురుతుంది. మహాభారతరచన ద్వారా గణపతి నేర్పించే పాఠం ఇదే.

వినయం, పాత్రత, విజ్ఞత:షరతుప్రకారం పోటీలో గెలిచిన వినాయకుడికి గణాధిపత్యం ఇచ్చాడు. పరమేశ్వరుడు. అఖండమైనశక్తి సామర్థ్యాలకుతోడు ముల్లోకాలను శాసించే అధికారం గణపతికి లభించింది. కానీ, అయన ఏమాత్రం పొంగిపోలేదు. ఒక్కసారిగా లభించిన పదవీగర్వానికి పట్టుబడలేదు. లోకాల్ని శాసించే అవకాశ వచ్చినా, తండ్రి ఆజ్ఞకు బద్ధుడై నిలిచాడు. గణపయ్యనుంచి మనం నేర్చుకోవాల్సిన గొప్పపాఠం ఇది. కొద్దిపాటి పాండిత్యానికి, అధికారానికి విర్రవీగేలక్షణం చాలామందిలో ఉంటుంది. దీనివల్ల అనర్థమే కానీ, ప్రయోజనం లేదని గణపయ్య ఆరాధన ద్వారా మనకు అవగతమవుతుంది. గణపయ్య తన తొండాన్నిపైకి తిప్పి, ముడుచుకుని ఉంటాడు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే సందేశాన్ని ఆచరణాత్మకంగా బోధించాడు గణపతిస్వామి.

**షోడశగణపతుల సమాహారం....**

1. **బాల గణపతి:** బుద్ధివికాసం కోసం ఈ స్వామి ధ్యానశ్లోకాన్ని నిత్యమూ 32 సార్లు పఠించి ఈ స్వామికి 21 నమస్వారాలు చేయాలి.
2. **తరుణ గణపతి:** ఈ దేవుని ధ్యానశోకాన్ని నిత్యమూ 32 సార్లు పఠిస్తే కార్యసాధనకు అవసరమైన దీక్ష మరియు మనోధైర్యం వృద్ధి పొంది సిద్ధి కలుగుతుంది.
3. **భక్త గణపతి:** ఈ దేవుని ఆరాధనచే ఉపాసకులలో భక్తిభావం వృద్ధిపొంది సిద్ధి కులుగుతుంది.
4. **వీర గణపతి:** ఈ స్వామి ధ్యాన, ఆరాధనల వల్ల భక్తునికి ధైర్యశర్యాలు కలుగుతాయి.
5. **శక్తి గణపతి:** ఈ దేవుని ధ్యాన ఆరాధనల వల్ల ఆత్మస్థైర్యం కలుగుతుంది.
6. **ద్విజ గణపతి:** ఈ స్విమి ధ్యాన, ఆరాధనలు సమగ్రంగా ఆలోచించే శక్తిని కలుగజేస్తాయి.
7. **సిద్ధి గణపతి:** సిద్ధి బుద్ధులనే తన శక్తులుగా చేసుకునియున్న ఇతడి ఆరాధన, ధ్యానాలు భక్తునికి సకలకార్యాల్లోనూ సిద్ధిని ప్రసాదిస్తూ ఓటమే ఎరుగని విజేతగా నిలుపుతాయి.
8. **ఉచ్ఛిష్ట గణపతి:** ఈ స్వామి మంత్రమూర్తి. ఎంత వేగంగా కోరికలు తీరుస్తాడో, అశ్రద్ధ, అనుమానాలకు తీవ్రశక్షను కూడా అంతే వేగంగా విధిస్తాడు.

ఏ చిన్నలోపాన్ని కూడా ఇతడు సహించడు.

9. **విఘ్న గణపతి:** ఈ స్వామిని ధ్యానించి, ఆరాధిస్తే భక్తుల విఘ్నాలు తొలగించి, వారికి యశస్సు కలుగజేస్తాడు.
10. **క్షిప్ర గణపతి:** ఈ స్వామిని ఆరాధనచే ఇష్టార్థసిద్ధి కలుగుతుంది.
11. **హేరంబ గణపతి:** ఈ స్వామి ఆరాధనచే ప్రయాణాలలో కలుగు గండాంతరాలచే భక్తులు రక్షింపబడతారు.
12. **శ్రీ లక్ష్మీగణపతి:** ఈ స్వామి ఆరాధనచే భక్తులు విశేషమైన ధన,ధాన్య సమృద్ధి పొందుతారు.
13. **మహాగణపతి:** ఈ గణపతి భక్తులపాలిటి కామధేనువు. సకల సంకష్టాల నుండి, గ్రహబాధల నుంచి భక్తులను ముక్తులను చేసే మహాదేవుడు.
14. **విజయగణపతి:** ఈ స్వామిని ధ్యానిస్తే, ఆరాధిస్తే భక్తులకు అంతటా జయాలు కలుగుతాయి.
15. **నృత్తగణపతి:** కల్పవృక్షపు క్రింది విభాగంలో ఉన్న ఈ స్వామిని ఆరాధిస్తే సంతృప్తి, మనశ్శాంతి కలుగుతాయి.
16. **ఊర్ధ్వగణపతి:** ఈ స్వామి ఆరాధనచే మహాపాపాల నుండి, బాధలనుంచి, కారాగారాశిక్షల నుండి విముక్తి కలుగుతుంది.

# బకాయి పడ్డ జీతాలు చెల్లించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** :పార్వతీపురం ఆర్టీసీ డిపో పరిధిలో అద్దె బస్సు డ్రైవర్ గా రాంబాబు అనే బస్సు యజమాని వద్ద పనిచేస్తున్నా మనీ, నెలవారి జీతాల చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నాడని సిఐటియు ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కి మంగళవారం ఫిర్యాదు చేశామన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గొర్లె వెంకటరమణ మాట్లాడుతూ పట్టణవాసి అయినా రాంబాబు ఏపీఎస్ఆర్టీసీ పార్వతీపురం డిపోలో బస్సును అద్దెకి నడుపుతూ డి పి డి ప్రసాద్, రవి, యమ్ ఆచారి, పీవీ నాదం, కె రామారావు, వై వి నాయుడు, ప్రసాదులు బస్సు డ్రైవర్ గా పని చేస్తున్నారన్నారు. జీతాల లో కోతలు పెడుతూ, సకాలంలో జీతాల చెల్లించకుండా నెలల తరబడి డ్రైవర్ ఉన్నావ్ తిప్పుతూ ఇబ్బంది పాలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రసాద్కు 25,500. రవికి55000, ఎం ఆచారికి-59000, హార్వే నాదన్ కు30000, కే రామారావుకు53000, వై వి నాయుడు కు47000, పి ప్రసాద్ కు15000, రూపాయలు బకాయిలు రాంబాబు చెల్లించకుండా పని చేయించుకోవడం సమంజసమని ప్రశ్నించారు. బాకీ పడ్డ బకాయిలపై డిపో మేనేజర్ కి, డి ఎం ఓ కి చేసినప్పటికీ ఎలాంటి పరిష్కారం లేక పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ సబ్ ఇన్స్పెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అద్దె బస్సు డ్రైవర్లకు బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన చేపడతామన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పార్వతిపురం మన్యం జిల్లా శాఖ చైర్మన్ గారి ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వినాయక చతుర్థి సందర్భంగా పర్యావరణ పరిరక్షించే ఉద్దేశంతో జిల్లాలోని మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది. దీని ద్వారా జల కాలుష్యం జరగకుండా పర్యావరణాన్ని పరిరక్షించగలుగుతామని చైర్మన్ తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అగ్ర సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు బి అప్పల నరసయ్య , బోటు రామకృష్ణ , టి సతీష్ , కె సీతారాం, జిల్లా రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ ఎన్ చంద్ర రావు పార్వతీపురం రెడీమేడ్ యూనియన్ ప్రెసిడెంట్ చందాన ఆనంద్ పాల్గొనడం జరిగింది.

# సైనిక పాఠశాల ఉపాధ్యాయుడికి పదవీ విరమణ సత్కారం




**విజయనగరం:** కోరుకుండ సైనిక పాఠశాలలో ముప్పై ఏళ్లపాటు ఉపాధ్యాయునిగా సేవలందించి పదవీ విరమణ చేసిన జె.డి.ఆనందరావును పాఠశాల ఉపాధ్యాయులు, మిత్రులు మంగళవారం ఘనంగా సత్కరించారు. 2015-16లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా అవార్డును స్వీకరించడంతోపాటు వందలాది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది దేశసేవ కోసం పంపిన ఘనత ఆనందరావు దేనని పాఠశాల ప్రిన్సిపాల్, వింగ్ కమాండర్ ఎస్.కేశవన్ పేర్కొన్నారు. సి.బి.ఎస్.ఇ. విద్యార్థులకు కరదీపికగా ఉపయోగపడే వ్యాకరణ పుస్తకాన్ని రూపొందించి విద్యార్థి లోకానికి ఎంతో మేలు చేశారని కొనియాడారు. రాష్ట్ర స్థాయిలోను, పాఠశాల స్థాయిలోను ఎన్నో అవార్డులు పొందిన ఉపాధ్యాయుడు ఆనందరావు సేవలను విద్యార్థులు మరచిపోలేరని పేర్కొన్నారు. బోధనేతర సిబ్బంది, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడిని ఘనంగా సత్కరించారు.

# ప్యారీ కర్మాగార బాధితులకు కలెక్టర్ హామీ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ రూరల్ వాకలపూడిలోని ప్యారీ సుగర్స్ రిఫైనరీ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. ప్రమాద సంఘటనా స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 రోజుల వ్యవధిలో అదే పరిశ్రమలో మరో మారు ప్రమాదం సంభవించడం శోచనీయమని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు గైకొంటామని కలెక్టర్ తెలిపారు. సోమవారం ప్యారీ సుగర్స్ పరిశ్రమలోని వ్యాక్యూమ్ కంట్రోల్ ప్యానెల్ వ్యవస్థలో జరిగిన ఈ దుర్ఘటనలో గొల్లప్రోలు మండలం, రంగప్పచెరువు గ్రామస్తుడు రాగం ప్రసాద్ (37), కాంట్రాక్ట్ టెక్నిషియన్‌బీ కె.గంగవరం మండలం, వట్రపూడి గ్రామస్తుడు పేరూరి సుబ్రమణ్యేశ్వరావు (33), సెంట్రీఫ్యూగల్ ఆఫీసర్ మరణించారని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వీరికి తక్షణ సహాయంగా వైఎస్ఆర్ బీమా ద్వారా రూ. 5 లక్షలు, వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్ చట్టం క్రింద రూ. 10 లక్షలు అందజేస్తున్నామని, కంపెనీతో చర్చలు నిర్వహించి మృతుల కుటుంబాలకు న్యాయమైన పరిహార మొత్తాన్ని నిర్ణయిస్తామని తెలిపారు. గతంలో ఇదే కంపెనీ వేర్ హౌస్ లో జరిగిన ప్రమాదంపై ఏర్పాటుచేసిన హైపవర్ కమిటీ నివేదిక సమర్పించిందని, వేర్ హౌస్ ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే సోమవారం సంభవించిన దుర్ఘటనపై కూడా హైపవర్ కమిటీ ఇప్పటికే ఏర్పాటు చేశామని, పరిశ్రమ మూసివేతకు క్లోజర్ ఆర్డర్ జారీచేసి, సేఫ్టీ ఆడిట్ చేపట్టడం జరిగిందన్నారు. ప్రమాదానికి భద్రతా పరమైన లోపాలు కారణమైతే సంస్థపై కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా హైపర్ కమిటీ అధ్యయనంలో సూచించిన భద్రతా పరమైన ఏర్పాట్లను అన్ని పరిశ్రమలలో కచ్చితంగా అమలు పరిచేలా చర్యలు గైకొంటామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ పర్యటనలో అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్, కాకినాడ ఆర్డీవో బి.వి.రమణ, కాకినాడ డీఎస్పీ భీమారావు, కార్మిక, కాలుష్య నియంత్రణ బోర్డు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పరిసరాలు శుభ్రతకు స్వేచ్ఛ సంకల్పం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** గ్రామాలను స్వచ్ఛంగా, ఆహ్లాదకరంగా చెత్తరహిత గ్రమాలగా తీర్చుకునేందుకు గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలి.ఎమ్మెల్యే అలజంగి జోగారావు.పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండల కేంద్రంలో స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలో గల 13 గ్రామాలకు తడి, పొడి చెత్త సేకరణ కొరకు మూడు చక్రాల రిక్షాబళ్లను ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా మండల అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రీన్ అంబాసిడర్ లకు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేక్షకులను చక్కగా వినియోగించి గ్రామంలో తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించేందుకు అవసరమైన డబ్బాలను ఇవ్వడం జరిగిందని కావున అన్ని గ్రామాలు కూడా పరిశు భ్రంగా తీర్చిదిద్దుకొని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి సభ్యులు మామిడి బాబ్జి, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిడిఓ, ఏం అర్ ఓ, ఈఓపిఆర్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కెజిబివి గెస్ట్ ఫాకల్టీ మౌఖిక పరీక్షలు

**విజయనగరం:** కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయలలో గెస్ట్ ఫాకల్టీ గా దరఖాస్తు చేసుకున్న వారికి మౌఖిక పరీక్షలు నిర్వహించబడుతుందని సమగ్రశిక్షా పథక అధికారి డా. వేమలి స్వామినాయుడు తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు పత్రికాసమచారం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 విద్యాసంవత్సరానికి భాగంగా కెజిబివి పాఠశాలలలో గెస్ట్ ఫాకల్టీ కొరకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వారిలో ధరఖాస్తు పరిశీలన తరువాత మిగిలిన ఉన్న వారిలో బోధనలో అనుభవం ఉన్న అభ్యర్థులకు మౌఖిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. డైట్, గవర్నమెంట్ జూనియర్ కళాశాలల లెక్చరర్స్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహణ చేపట్టటం జరుగుతుందన్నారు. మౌఖిక పరీక్షలో ప్రతిభ కనబరచిన అభ్యర్థులకు గెస్ట్ ఫాకల్టీ గా నియామకం చేయబడునని తెలిపారు. ఇందుకోసం మొత్తం మూడు కెజిబివి పాఠశాలలలో ఈ మౌఖిక పరీక్ష నిర్వహణ జరుగుతుందన్నారు.

**సెప్టెంబర్ 1వ తేది కెజిబివి జామి :-** సిఆర్టి విభాగంలో ఇంగ్లీష్, తెలుగు, మాథ్స్, ఫిజికల్ సైన్సు, నేచరల్ సైన్సు, సోషల్, పిజిటి విభాగంలో ఎం.పి.హెచ్.డబ్ల్యూ వారికి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు.

**సెప్టెంబర్ 2వ తేది కెజిబివి విజయనగరం :-** పిజిటి విభాగంలో తెలుగు, ఇంగ్లీష్, మాథ్స్, కెమిస్ట్రీ, సిఎస్ఈ సబ్జెక్టుల వారికి ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు.

**కెజిబివి గంట్యాడ :- పిజిటి విభాగంలో ఫిజిక్స్, బోటని, ఎకనామిక్స్:** సిఆర్టి విభాగంలో హిందీ, పిఈటిలకు ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు మౌఖిక పరీక్ష నిర్వహణ చేపట్టటం జరుగుతుందని తెలియజేసారు. ఇప్పటికే అభ్యర్థులు అందరికి ఫోన్ కాల్స్ చేయడం, అలాగే గ్రూప్ సమాచారం ద్వారా అభ్యర్థులకు సమాచారం అందజేసామన్నారు. కావున అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి మౌఖిక పరీక్ష కు హాజరుకావలసినదిగా కోరడమైనది. అలాగే అభ్యర్థుల వివరాలు జిల్లా సమగ్రశిక్షా కార్యాలయం వద్ద ప్రదర్శించడం జరిగిందని తెలిపారు.

# మత్స్యకార పథకాలపై అవగాహనా కార్యక్రమం



**విజయనగరం:** మంగళవారం నాడు స్థానిక నెహ్రు యువ కేంద్రం ఆవరణలో మత్స్య శాఖ ఉద్యోగులకు మత్స్య కార్యకలాపాలపై అవగాహనా కార్యక్రమం సపోర్టింగ్ ఆర్గనైజేషన్ IRPWA వారిచే నిర్వహించమైనది. ఈ సందర్భంగా మత్స్య శాఖ సంచాలకులు నిర్మలా కుమారి మత్స్య శాఖ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్స్య శాఖ ఉద్యోగులు అందరూ కూడా ప్రభుత్వంచే అందజేయబడుతున్న అన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సంపూర్ణ అవగాహనా ఉండి, మత్స్యకారులకు, రైతులకు, మత్స్యకార సంఘాల సభ్యులకు, ఔత్సాహికులకు వివరించి వారు ఈ పథకాలను వినియోగించుకొనేటట్లు చేయాలనీ ఆదేశించారు. ఫిష్ ఆంధ్ర షాపుల నిర్వహణ ద్వారా స్థానికంగా చేపల వినియోగం పెంచి తద్వారా ఆక్వా రంగంలో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించి, మత్స్యకారులు జీవన ప్రమాణాల అభివృద్ధి ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ ఫిష్ ఆంధ్ర షాపుల ఏర్పాటుకు మహిళలు, ఎస్.సి. మరియు ఎస్.టి లకు 60 శాతం, ఇతరులకు 40 శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందని, అలాగే ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా అందజేయుచున్న సబ్సిడీతో కూడిన పథకాలు ద్విచక్ర వాహనాలు, త్రి చక్ర వాహనాలు, ఫిష్ వెండింగ్ యూనిట్లు, లైవ్ ఫిష్ వెండింగ్ యూనిట్లు, ఫిష్ కియాస్కులు మొదలగు పథకాలకు సత్వరమే లబ్దిదారులను గుర్తించి, ఈ మత్స్యకార వెబ్ పోర్టల్ ద్వారా అప్లై చేయించవలసినదిగా ఆదేశించారు.

మత్స్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వేట సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు రూ. 10.00 లక్షలు ఎక్స్ గ్రేషియా అందిచడం, e- shram నమోదు చేశుకుంటే అదనంగా మరో రూ. 2. 00 లక్షలు లభిస్తాయని, వారి యొక్క వ్యాపార పెట్టుబడి నిమిత్తం అత్యంత తక్కువ వడ్డీ రేటుతో కిషాన్ క్రెడిట్ కార్డులు మంజూరు, 50 సంవత్సరాలు దాటినా అర్హుడైన ప్రతీ మత్స్యకారుని నెలకు రూ. 2,500/- పెన్షన్ ను, స్వదేశీ మత్స్యకారులకు నామమాత్రపు లీజుతో చెరువులను కేటాయించడం, అలాగే తీర ప్రాంత మత్స్యకారులకు వేట నిషేధ సమయములో సకాలం లోనే రూ. 10,000/- నేరుగా వారి ఖాతాకు జమ చేయడం, %ణూణ% ఆయిల్ కార్డుల మంజూరు ద్వారా డీజిల్ పోయించుకొనే సమయంలోనే సబ్సిడీ వర్తింపు, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీలు, APSADA చట్టం ద్వారా రూపొందించబడిన ఈ- మత్స్యకార వెబ్ పోర్టల్ ద్వారా ఎలాంటి ఆలస్యం, అలసత్వం లేకుండా సత్వర ఆక్వా కల్చర్ అనుమతులు, నీరు, మట్టి, మైక్రో బయాలజీ పరీక్షల కొరకు ఆక్వా ల్యాబ్ లో సేవలు అందించడం ద్వారా మత్స్య సంపద వృద్ధి, అధునాతన పద్ధతిలో చేపల సాగు చేయుట మొదలగు వాటి గూర్చి క్షేత్ర స్థాయిలో పనిచేసే మత్స్య శాఖ అభివృద్ధి అధికారులు, మత్స్య శాఖ సహాయ తనిఖీదారులు, గ్రామ మత్స్య సహాయ కులు వివరంగా వివరించి చెప్పాలని కోరారు.

ఈ కార్యక్రమంలో APIIATP, APD రామారావు, IRPWA ఆర్గనైజింగ్ చీఫ్ ప్రకాష్, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి కుమారి యు. చాందిని, మత్స్య శాఖ సహాయ తనిఖీదారులు సంతోష్, వేంకటెష్, ప్రసాద్, గ్రామ మత్స్య సహాయ కులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల పథకం కింద చేపట్టిన గృహ నిర్మాణాల వేగవంతానికి చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో హౌసింగ్ నిర్మాణ పనులు, సిమెంట్ సరఫరా, స్టేజ్ కన్వర్షన్, అప్రోచ్ రోడ్లు, కల్వర్టుల నిర్మాణ పనులు తదితర అంశాలపై హౌసింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర అధికారులతో కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సమీక్షించారు. తుని, సామర్లకోట, గొల్లప్రోలు, పెద్దాపురం, పిఠాపురం, ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్లు, కాకినాడ అర్బన్ కొమరగిరి లేఅవుట్‌కి సంబంధించి కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్, ఇతర అధికారులు గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతం చేయాలన్నారు. గృహ నిర్మాణ పట్టా పొందిన ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం ప్రారంభించి స్టేజ్ కన్వర్షన్ చేసే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన యాప్‌లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు స్టేజ్ కన్వర్షన్‌కు సంబంధించిన వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్, పెద్దాపురం ఆర్‌డీవో జే.సీతారామరావు, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాసు, తుని, గొల్లప్రోలు, పిఠాపురం, సామర్లకోట, పెద్దాపురం, ఏలేశ్వరం మున్సిపాలిటీల కమిషనర్లు, కాకినాడ గ్రామీణ మండలాల అధికారులు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాల తో ప్రజాఉద్యమాలను అణిచాలను కోవడం అవివేకం



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పై ప్రయోగిస్తున్న నిర్బంధ, కక్షసాధింపు చర్యలను విరమించుకోవాలని సిపిఎం నాయకులు గొర్లి వెంకటరమణ, బీవీ రమణ పాకల సన్యాసిరావు, ఎస్ ఉమామహేశ్వరరావు,బి సూరిబాబు డిమాండ్ చేసారు.మంగళవారం పార్వతీపురంలో వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయమన్నందుకు ఉద్యోగ ఉపాధ్యాయులపై నిర్భంధం ప్రయోగించడం సరైన విధానం కాదని సీపీఎం నాయకులు హెచ్చరించారు.గతంలో అనేక ప్రభుత్వాలు నిర్బంధాలు ప్రయోగించిన ఫలితంగా ఇంటి బాట పట్టాయని అదే పరిస్థితి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి కూడా పడుతుందని అన్నారు ఇప్పటికైనా న్యాయబద్ధంగా ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నట్టు సి పీ ఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఈ ఉద్యమం ఇంతటితో ఆగదని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు.

# పర్మినెంట్ చేయాలంటూ పంచాయితీ కార్మికుల ధర్నా



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఏళ్ల తరబడి పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కాకినాడ జిల్లా పరిషత్ సెంటర్‌లో పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకట రమణ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ లు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు సంవత్సరాలు తరబడి పనిచేస్తున్నా రెగ్యులర్ చేయడం లేదని, కనీస వేతనాలు పీఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కూడా అమలు చేయడం లేదని పేర్కొన్నారు. కోవిడ్ సమయం లో గ్రామ పంచాయతీ కార్మికులు ప్రాణాలు పణంగా పెట్టి సేవలు చేసారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చేముందు కార్మికులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి కూడా అమలు చేయడం లేదన్నారు. ఆ యొక్క హామీని నిలబెట్టుకోవాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు కూడా పెంచి ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం ఎప్పటికైనా దిగివచ్చి కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ లో జాయింట్ కలక్టర్ ఇలాక్కియా కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశీర్వాదం కొండలరావు వీర్రాజు సత్తిబాబు లక్ష్మి శ్రీను మొదలైన వారు పాల్గొన్నారు.

# పరవాడ టిడిపి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరవాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చుక్క వెంకట్రావు ఆర్థిక సహాయంతో టిడిపి సీనియర్ నాయకులు బండారు సత్యనారాయణ చేతుల మీదుగా శ్రీ సిద్ధి వినాయక మట్టి విగ్రహాలను మంగళవారం పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పైలబుజ్జి, పైల కృష్ణ, గండి మహేష్ ,తేలు చలపతిరావు, రెడ్డి బుజ్జి ,రెడ్డి ప్రసాద్, గణపర్తి ఈశ్వరరావు, పోతల గోపి అనిమిరెడ్డి శ్రీను , బొడ్డు శ్రీధర్, గోల్డ్ షాప్ గణేష్, చిరికి అప్పారావు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి గణపతి ని పూజించండి : కార్పొరేటర్ రోహిణి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12వ వార్డు కార్పొరేటర్, అక్కరమాని రోహిణీరామన్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఉచితంగా గణపతి మట్టి ప్రతిమలను కార్పొరేట్ రోహిణి రామన్ చేతుల మీదుగా పంపిణీ చేసారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలగకుండా అందరూ మట్టి గణపతి లను పూజించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు అధ్యక్షుడు కన్నేటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాదల్ ప్రధాన కార్యదర్శి సత్తి మందా రెడ్డి, వంశీకృష్ణ యువసేన అధ్యక్షుడు ధూళి రఘు, మహిళా నాయకులు సుజాత, శ్రావణి, రత్నం, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ మీనాక్షి, వైస్సార్సీపీ నాయకులు అర్జున్, రొంగలి శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 50 వ సారి రక్తదానం చేసిన కర్రి శ్రీనివాస్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** అవసరమైన వారికి ఎప్పుడూ ప్రేమించే మరియు ఎల్లప్పుడూ సేవ చేయడానికి సిద్ధంగా ఉంటూ, విశాఖ ఉక్కు కర్మాగారం లో బ్లాస్ట్ ఫర్నేస్ విభాగం లో డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్ ) గా విధులు నిర్వహిస్తున్న శ్రీ కర్రి శ్రీనివాస్ ఈ రోజు ఆరిలోవ లో ఉన్న స్టార్ పిన్నకిల్ ఆసుపత్రి లో గుండె ఆపరేషన్ అవసరమైన ఎనభై ఏళ్ళ డి.గంగయ్యకి 50 వ సారి అరుదైన రక్త ఓ-విఇ గ్రూప్‌ను దానం చేశారు. గంగయ్య పుత్రుడు డి రమేష్ విశాఖ ఉక్కు కర్మాగారంలో ట్రాఫిక్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు .

ఒక వైపు వృత్తి రీత్యా అటు విశాఖ ఉక్కు కర్మాగారం లో విధులు బాధ్యతతో నిర్వహిస్తూ , ఇంకో వైపు నిస్వార్ధంగా వివిధ సేవా కార్యక్రమాలలో కర్రి శ్రీనివాస్ పాల్గొంటున్నారు. కర్రీ శ్రీనివాస్ సేవానిరతికి విశాఖ ఉక్కు ఉద్యోగులు హర్షం ప్రకటించారు .

# జేఎన్‌టీయూకేలో ధ్యాన్ చంద్ జయంతి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) వారి ఆధ్వర్యంలో భారతదేశ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ 117వ జన్మదినోత్సవ వేడుకలను జెఎన్‌టియుకె ఇండోర్ స్టేడియం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన గావించారు. కార్యక్రమానికి కాకినాడ డీఎస్‌పి ఎం.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేయగా జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ & యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్‌కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా డీఎస్‌పి ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హాకీ క్రీడల్లో ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారుల్లో ఒకరైన ధ్యాన్‌చంద్ ఒలింపిక్స్ క్రీడల్లో భారతదేశానికి వరుసగా మూడుసార్లు బంగారు పతకాలు సాధించిపెట్టారన్నారు. ఆయన పేరిట కేంద్ర ప్రభుత్వం ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పేరుతో భారతదేశంలోనే అత్యున్నత క్రీడా పురస్కారం ప్రకటించడం జరిగిందన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న క్రీడల్లో ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకుని రాణించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె డిఇ ప్రొ.బి.బాలకృష్ణ, మాజీ డైరెక్టర్ ప్రొ.జి.అబ్బయ్య, ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డా.ఎం.రమేష్, లైబ్రేరియన్ డా.బి.ఆర్.దొరస్వామినాయక్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు

న్యూఢిల్లీ: రానున్న కొద్ది రోజులపాటు దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. దక్షిణ ద్వీపకల్ప భారతదేశం, బీహార్, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్ సిక్కిం, ఈశాన్య భారతదేశంలో రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది భారత వాతావరణ శాఖ (ఐఎండీ). అంతేగాకుండా, రాబోయే నాలుగు రోజులలో వాయువ్య, మధ్య భారతదేశంలో తక్కువ వర్షపాత కార్యకలాపాలను అంచనా వేసింది. ఇదిలావుండగా, కనీసం రాబోయే నాలుగు రోజులపాటు కేరళ అంతటా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

ఐఎండీ ప్రకారం.. మంగళవారం నుంచి శుక్రవారం వరకు కేరళలో విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, వివిక్త భారీ వానలు (64.5 మిమీ-115.5 మిమీ), ఉరుములు, మెరుపులు, బలమైన ఉపరితల- స్థాయి గాలులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ దక్షిణాది రాష్ట్రంలో రాజధాని నగరం తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజా, త్రిస్సూర్‌తో సహా అన్ని జిల్లాలు ఈ నాలుగు రోజుల సూచన వ్యవధిలో ఎల్లో అలర్ట్‌లో ఉంచబడ్డాయి. స్థానిక వాతావరణ పరిస్థితి గురించి 'అవగాహన' కలిగి ఉండాలని ప్రజలను అప్రమత్తం చేసింది.

ఈ వెట్ స్పెల్ కేరళ మీదుగా ఏర్పడిన తుఫా ను, దక్షిణ భారతదేశం తూర్పు వైపు, తూర్పు మహారాష్ట్ర నుంచి దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు ఉత్తర-దక్షిణ ద్రోణి ద్వారా ఏర్పడుతుంది.

31 ఆగస్టు-సెప్టెంబర్-2 వరకు నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో, రాబోయే 4 రోజులలో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలో వివిక్త భారీ ఫాల్స్, ఉరుములు/మెరుపులతో కూడిన చాలా వర్షపాతం నమోదవుతుంది. 2022 ఆగస్టు 31-సెప్టెంబర్ 2 మధ్యకాలంలో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు నం.SANDT_WAT_REPL_CIB_VSKP

పని పేరు : రిప్లేస్‌మెంట్ అకౌంట్‌పై విశాఖపట్నం స్టేషన్ వద్ద ప్లాట్‌ఫారం నం.1 పై కోచ్ ఇండికేషన్ బోర్డ్‌ల ఏర్పాటు

ప్రకటిత విలువ రూ: 16,74,601.00. బయానా రూ. 33,500.00. పూర్తి చేయాల్సిన కాలం: 06 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేది: 02.09.2022

టెండరు ముగింపు తేది మరియు సమయం: 16.09.2022న 15.00గం.లకు

ఈ టెండరుకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏవేని అవిధంగా స్వీకరించబడిన మాన్యువల్ ఆఫర్లు చెల్లనివిగా పరిగణించబడును.

పై ఇ-టెండర్ల ఇ-టెండరు డాక్యుమెంట్లతో కలుపుకుని పూర్తి సమాచారం వెబ్‌సైట్ http://www.ireps.gov.inలో లభిస్తుంది.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికామ్ ఇంజినీర్/ వాల్తేరు

PR-436/N/22-23


# డిసెంబర్ నాటికి టిడ్కో ఇళ్లు సిద్ధం!



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా సత్యనారాయణపురం గ్రామంలో సుమారు 160 కోట్ల రూపాయలతో నిర్మితమవుతున్న టిడ్కో ఇళ్లు సత్యనారాయణపురంలో 2744 టిడ్కో ఇళ్ల నిర్మాణం శరవేగంగా సాగుతోంది.. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఈ ఇళ్ల నిర్మాణం పూర్తి కానుంది. ఇక్కడ పనులను మంత్రి అమర్నాథ్ సోమవారం స్వయంగా పరిశీలించారు. సంబంధిత అధికారులతో సమావేశమై నిర్మాణ పనుల ప్రగతిని సమీక్షించారు. 2744 ఇళ్లలో 300 ఎస్.ఎఫ్.టి ఇళ్లు 2292 ఉన్నాయి. 365 ఎస్.ఎఫ్.టి ఇళు 96, 430 ఎస్.ఎఫ్.టి ఇళ్లు 365 వున్నాయి..వీటిలో 1352 మందికి ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశామని అధికారులు మంత్రి అమర్నాథ్ తెలిపారు.సుమారు 136.67 కోట్ల రూపాయలతో 29 ఎకరాల్లో ఈ ఇళ్లను నిర్వహిస్తున్నట్లు అధికారులు చెప్పారు.95 శాతం ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, మరో రెండు మూడు నెలల్లో మౌలికసదుపాయాల పనులు పూర్తవుతాయని అధికారులు మంత్రి తెలియజేశారు..మౌలిక సదుపాయాలకు 18.6 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు..ఈ కాలనీలో పూర్తిగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేశామని, మురుగునీరు పోయేందుకు నాలుగు కోట్ల రూపాయలతో సివరేజ్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు...

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పూర్తిగా అర్హులైన వారికి మాత్రమే ఇళ్లు మంజూరు చేయాలని, ఇళ్ళు తీసుకోవడానికి ఎవరైనా ముందుకు రాకపోతే వారి స్థానంలో కొత్త వారిని ఎంపిక చేసి, ఇక్కడ ఇళ్లను మంజూరు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, టిడ్కో ఎస్ ఈ మూర్తి, పిడి బాపు నాయుడు, జీవీఎంసీ కమిషనర్ కనకమహాలక్ష్మి , వైకాపా అనకాపల్లిపట్టణ శాఖఅధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి మల్ల బుల్లిబాబు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు పెతకంశెట్టి జోసెఫ్, పీలా రాంబాబు, కొణతాల భాస్కర్,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, మలసాల కిషోర్, కలగా గున్నయ్య నాయుడు, అనకాపల్లి మండల కార్య దర్శి బిశెట్టి జగన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సంఖ్యా బలంతో 23 అంశాల ఆమోదం తగదు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కాకినాడ నగరపాలక సంస్థ సమావేశంలో ఎటువంటి చర్చ లేకుండా 23 అంశాలను ఆమోదించడం తగదని దీన్ని బట్టి చూస్తే వైసిపి వారికి ప్రజా సమస్యలను చర్చించేందుకు ఎటువంటి శ్రద్ధ లేదని తెలుస్తోందని 36వ డివిజన్ బిజెపికి చెందిన కార్పొరేటర్ సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క అంశంపై చర్చకు తావివ్వకుండా వరుసగా 30 అంశాల నెంబర్లను చదువుతూ చెప్పి ఓకే ఓకే అంటూ ఆమోదింపజేయడం కాకినాడ నగర ప్రజలకు అన్యాయం చేయడమేనన్నారు.

లక్ష్మీ ప్రసన్న మంగళవారం తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సందర్భంగా సోమవారం జరిగిన నగరపాలక సంస్థ సమావేశం జరిగిన తీరు తనేను ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ సమావేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్పొరేటర్ల ప్రవర్తన తీరు సరికాదని ఆమె చెప్పారు. తాను పిఆర్ కళాశాల రోడ్డులో ఏర్పాటు చేసిన ఈట్స్ స్ట్రీట్ విషయంలో కమిషనర్ తన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకపోగా ఆ చిన్నపాటి దుకాణాలను నిర్వహిస్తున్న వారిని అవమానించేలా మాట్లాడారన్నారు. అలాగే కాకినాడ నగర ప్రజలకు ఉప్పాడ వద్ద ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని ఆ స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు లబ్ధిదారులకు నచ్చచెప్పాలని తమకు తెలిపారని వారు శ్రద్ధ చూపడం లేదని చెప్పినా కమిషనర్ తాము ఎంతో ఖర్చుపెట్టి మట్టితో ఆ ప్రాంతంను చదును చేశామని ఎలాగైనా లబ్ధిదారులను ఒప్పించాలి అంటూ ఆయన చెప్పడాన్ని చూస్తే బాధాకరంగా ఉందన్నారు. ప్రజా ఆమోదమైన చోట ఇవ్వకుండా ఎక్కడో ఇచ్చి అక్కడ ఇల్లు కట్టుకోమనడం తగదని ఆమె చెప్పారు. వైకాపా పార్టీ కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమాలుగా చిత్రీకరించి ప్రజల్లోకి వెళ్లడంతో వారి పాలన వ్యవహారంపై ప్రజలు తిరగబడుతున్నారని చెప్పారు. కాకినాడ నగరంలో పాఠశాలలకు చెందిన పలు ఆస్తులను విద్యాశాఖకు బదిలీ చేయడం తగదని దీనిని తాము బిజెపి తరఫున వ్యతిరేకించినట్లు లక్ష్మీ ప్రసన్న చెప్పారు.

బిజెపి బిల్డింగ్ కమిటీ సభ్యులు గట్టి సత్యనారాయణ మాట్లాడుతూ వినాయక చవితి పందిరిలకు ప్రభుత్వం నగదు చెల్లించమని చెప్పడం తగదని ఎవరు ఆ పందిళ్లకు నగదు చెల్లించవద్దని సూచించారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా చవితి పందిరిలు నిర్వహించాలని నిర్వాహకులను గట్టి కోరారు. తాము వినాయక చవితి నుంచి పందిళ్ళని సందర్శిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు జిఎస్ఎన్ మూర్తి, దొడ్డి వీరేంద్ర, అనపర్తి వెంకటేష్, చెక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జల్‌జీవన్ ద్వారా రెండేళ్లలో అందరికీ మంచినీరు




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** 2024 నాటికి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికీ సురక్షిత మంచినీటి కుళాయిని అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో అమలవుతున్న జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామస్థాయి నీరు, పారిశుధ్య కమిటీలు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని జెడ్‌పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ జెడ్‌పీ సమావేశ మందిరంలో జల్ జీవన్ మిషన్‌పై ఇంప్లిమెంటేషన్ సపోర్ట్ ఏజెన్సీ (ఐఎస్ఏ) ప్రతినిధులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జెడ్‌పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీటిని అందించి.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం జల్ జీవన్ మిషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలను ప్రోత్‌హించి, వారికి అవగాహన కల్పించి భాగస్వాములను చేసి మిషన్ విజయవంతానికి మద్దతు సంస్థలు, అధికారులు సమన్వయంలో పనిచేయాలని సూచించారు. వివిధ పథకాలను విజయవంతం చేయడంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎప్పుడూ ముందుంటోందని.. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం అమల్లోనూ జిల్లా ముందుండేలా కృషిచేయాలని సీఈవో సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ నీటి సరఫరా పథకం కోసం గ్రామీణ కార్యాచరణ ప్రణాళిక (వీఏపీ)ను రూపొందించడం, నీటి సరఫరా పథకాలను సమర్థవంతంగా నిర్వహించడం, యాజమాన్యీకరించడం, అమలు చేయడం వంటి వాటిలో గ్రామ నీరు, పారిశుధ్య కమిటీలు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. గ్రామ అవసరాలు, వనరుల సమీకరణ, ప్రజా భాగస్వామ్యం, హర్ ఘర్ జల్ గ్రామాలుగా ప్రకటన తదితర విషయాలపై సపోర్ట్ ఏజెన్సీలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఇంప్లిమెంటేషన్ సపోర్ట్ ఏజెన్సీ రాష్ట్ర సమన్వయకర్త వీరాస్వామి.. వర్క్‌షాప్‌లో మిషన్ లక్ష్యాలు, గ్రామ నీరు, పారిశుధ్య కమిటీల కూర్పు, బాధ్యతలుటీ గ్రామస్థాయి ప్రణాళికలు, నీటి నాణ్యత పరీక్షలు, పర్యవేక్షణ, ప్రజా భాగస్వామ్యం తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వి.గిరి, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, ఎన్‌జీవోల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# అనకాపల్లి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పట్టణంలో గౌరీ గ్రంథాలయం దగ్గర రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పెంటకోట పవన్ కుమార్ ఇంటి వద్ద ప్రముఖ వ్యాపారవేత్త పెంటకోట సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారంపంపిణీ చేశారు . ఇది పర్యావరణ పరిరక్షణ కాపాడేందుకు భవిష్యత్తు తరాల మంచి కోసం ఈరోజు ఉచితముగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ జరిగింది అని రోటరీ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సానా త్రినాధరావు, సెక్రటరీ పెంటకోట రాజేష్ నాయుడు, అసిస్టెంట్ గవర్నర్ పవన్ కుమార్, ట్రైనర్ సతీష్ వైస్ ప్రెసిడెంట్ కొణతాల రమణ అప్పారావు, శ్రీనివాసరావు కే వి బి మేనేజర్ మరియు ఆడా రి రామకృష్ణ రోటరీ సభ్యులు పాల్గొన్నారు .మరియు ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీదేవి క్లబ్బు సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఉదయపూర్‌లో ఎంపీ సత్యవతికి ఘన స్వాగతం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కోల్ మైన్ స్టీల్ పరిశోధన పరిశీలన పర్యటనలో భాగంగా స్టాండింగ్ కమిటీ సభ్యురాలు అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి శెట్టి వెంకట సత్యవతి గారు పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయ్ పూర్ లో పర్యటించారు. మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా తదితర సభ్యులతో కలిసి గనులు, వాటిని నిల్వలు తవ్వకాలు, కాలుష్య కారకాలకు సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు. లోక్ సభ రాజ్యసభ సభ్యులతో ఉన్న స్టీల్ కోల్డ్ స్టాండింగ్ కమిటీ తో ముంబై అహ్మదాబాద్ ప్రాంతాల్లో కూడా పర్యటించనున్నారు. మంగళవారం చిత్తూర్ ఘర్ ఎంపీ సత్యవతి ఇతర సభ్యులకు ఘన స్వాగతం లభించింది. ఫోర్ట్ వద్ద విజయా స్థూపం ను చూసిన ఎంపీ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# గడప గడపకు అలజంగి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం పురపాలక సంఘం, 1వ సచివాలయం, 2వ వార్డులో రెండవ పూటన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు కొత్త వీధిలో గల త్రినాథ స్వామి వారి దేవస్థానంలో గల త్రిమూర్తుల స్వామి వారిని ప్రజా ప్రతినిధులు, నాయకులు తో కలిసి ప్రత్యేకంగా దర్శించుకునీ స్వామి అనుగ్రహం పొందటం జరిగినది. అనంతరం అక్కడి నుంచి తిరిగి గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని దీవించాలి అని మళ్లీ ఆయన్ను ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరుతూ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, వివిధ కార్పొరేషన్ల స్టేట్ డైరెక్టర్లు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుకపై డీడీఆర్‌సీలో జడ్పిటిసి రాజు ఆవేదన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** నాడు నేడు పనులకు సంబంధించి పరవాడ స్టాక్ పాయింట్ నుంచి అక్రమంగా ఇసుక తరలిపోతోందని జడ్పీ సమావేశంలో మంగళవారం జెడ్పీటీసీ పి. ఎస్. రాజు ధ్వజమెత్తారు.. భద్రత లేకపోవడంతో ఆటోల్లో వచ్చి తీసుకుపోతున్నారని, యార్డు నుంచి స్కూలు వరకు, స్కూలు నుంచి మిగతా పాఠశాలలకు వెళ్లడం వల్ల సమయం వృథాతో పాటు ఖర్చు కూడా అవుతోందని అన్నారు పరవాడ మండలంలో కిడ్నీ రోగుల డయాల సిస్ పెన్షన్ మంజూరులో జరుగుచున్న జాప్యం పై ప్రశ్నించారు. ఈ సందర్భంగా డీఈవో లింగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకే వ్యవహరిస్తున్నామని, కొన్ని పాఠశాలల పనులకు అక్కడి నుంచే వెళ్లాల్సి వస్తోందని, భద్రతపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# విఘ్నాలు తొలగిపోవాలి



**విజయనగరం:** తెలుగువారి తొలిపండుగ వినాయక చవితిని జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. గణేష్ చతుర్థి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆ గణనాధుని చల్లని చూపుతో, ప్రజలంతా సుఖఃసంతోషాలతో ఉండాలని, మన జిల్లా అన్ని రంగాల్లో అభివృద్దిలో దూసుకుపోవాలని, విఘ్నాలు తొలగిపోవాలని కోరారు. వినాయకచవితి జరుపుకొనే విషయంలో ప్రభుత్వం కొత్తగా ఎటువంటి నిబంధనలు పెట్టలేదని, ఇదంతా ప్రతిపక్షాల దుష్ప్రచారమని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణ హితంగా పండుగను జరుపుకోవాలని, మట్టి విగ్రాహాలను వినియోగించాలని ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు.




## అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమల పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ ల ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను, వినాయక వ్రత కల్ప పుస్తకములను అనకాపల్లి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి మోహన్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనకాపల్లి ప్రెస్ క్లబ్ నిర్వహించిన మట్టి గణపతి విగ్రహ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని సీఐ మోహన్ రావు అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్సై లు రామకృష్ణ,సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కె శేఖర్,సెక్రటరీ నటరాజ్, సీనియర్ పాత్రికేయులు మద్దాల రాంబాబు,మళ్ల భాస్కర్,దాడి వెంకటరావు,కొండలరావు,అవతారం, వై.వి రమణాజీ, కాండ్రేగుల మోహన్ బాబు, బొట్టశ్రీను, బొద్దపు కిరణ్, భీమర శెట్టి నూకేష్,దొడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మట్టితో తయారు చేసిన ప్రతిమలనే పూజించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పంచభూతాలలో ఒకటైన ప్రకృతి ప్రసాదిత మట్టితో తయారుచేసిన దైవ విగ్రహాలనే పూజించడం వలన పర్యావరణానికి హాని కలగదని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ తెలిపారు. మంగళవారం ఆయన నగరానికి చెందిన సన్ రైస్ అడ్వర్టైజ్మెంట్ ఏజెన్సీ వారు ఏర్పాటు చేసిన విత్తనాలతో కలిగిన మట్టి వినాయక ప్రతిమలను జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ హితమైన పూజలను జరుపుకోవాలని ఇప్పటికే ప్రచార కార్యక్రమాల ద్వారా విశాఖ నగర ప్రజలకు తెలియజేయడమైనదని తెలిపారు. నగరంలో ప్లాస్టిక్ ను నిషేధించినందువలన, వినాయక చవితి జరుపుకునే వారు చవితి మండపాలలో ప్లాస్టిక్ అలంకరణకు ప్రాధాన్యత ఇవ్వకూడదని, సహజ సిద్ధమైన పువ్వులు, ఆకులుతో తయారుచేసిన తోరణాలు, ఫలాలు ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. అలానే వినాయక చవితి పందిర్లలో ప్లాస్టిక్ బ్యానర్లు వస్తువులు ఉపయోగించరాదని తెలిపారు. మండపాల వద్ద ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎటువంటి ప్లాస్టిక్ ను ఉపయోగించకుండా పర్యావరణహితమైన వస్తువుల్ని వినియోగించాలని సూచించారు. ఈ రోజు సన్ రైట్ అడ్వర్టైజ్మెంట్ వారు మట్టి విగ్రహాలను పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, ఆ సంస్థ అధినేతని కమిషనర్ అభినందించారు.

అనంతరం సన్ రైస్ అధినేత చటర్జీ మాట్లాడుతూ జివిఎంసి పిలుపుమేరకు విశాఖ నగరంలో ప్లాస్టిక్ నిషేధానికి తమ వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని వినాయక చవితి సందర్భంగా మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ, కార్యదర్శి పి నల్లనయ్య, జివిఎంసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## 31 నుండి రామనారాయణంలో వినాయక నవరాత్రి మహోత్సవాలు




**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** 31వ తేదీ బుధవారం నుండి ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో విజయగణపతి నవరాత్ర మహోత్సవాలు నిర్వహిస్తున్నామని ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ రోజూ ఉదయం 9 గంటలకు మరియు సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు విశేష అర్చనలు ఉంటాయని, ప్రతీ రోజూ సాయంత్రం సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. 31వ తేదీన అమృతవర్షిణి డాన్స్‌స్కూల్ విద్యార్థుల నృత్యప్రదర్శన, 1వ తేదీన యోగేంద్ర రాజయోగి వారిచే భక్తి సుధ, 2వ తేదీన నర్తనశాల విద్యార్థులు, 3వ తేదీన ఆదిభట్ల కళాక్షేత్రం విద్యార్థులు, 4వ తేదీన లయ లాస్య డాన్స్ స్కూల్ విద్యార్థుల నృత్యప్రదర్శనలు, 5వతేదీన ఇవటూరి నారాయణశర్మ, 6న మామిడిసత్యనారాయణలచే ప్రవచనాలు, 7వ తేదీన శ్రీమాత్రే భరతనాట్య నృత్యకళాకేంద్రం విద్యార్థులు, 8వ తేదీన విశాఖపట్నం జోష్ డాన్స్ అకాడమీ విద్యార్థులచే నృత్యప్రదర్శన ఉంటాయని, భక్తులందరూ పాల్గొనాలని కోరారు.

## జాతీయ రహదారి పనులు పరిశీలించిన కలెక్టర్



**పార్వతీపురం/పాచిపెంట, (విశాఖ సమాచారమ్):** విశాఖ పట్నం నుంచి రాయ్ పూర్ జాతీయ రహదారి పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళ వారం పరిశీలించారు. విశాఖ పట్నం నుంచి రాయ్ పూర్ వరకు జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ (ఎక్స్ స్స కంట్రోల్ ఎక్స్ప్రెస్) జాతీయ రహదారి పనులను పాచిపెంట మండలం ఆలూరు, రామభద్రా పురం మండలం కొండ కింగువ వద్ద మంగళ వారం పరిశీలించారు. హెచ్ జి ఇన్ఫ్రా ఇంజనీరింగ్ లిమిటెడ్ కంపెనీ చేపడుతున్న ఆలూరు నుంచి జక్కువ వరకు సుమారు 31 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఆరు వరుసల జాతీయ రహదారి పనుల వివరాలను జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రోహిత్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఎన్ హెచ్ ఏ ఐ అధికారులు మ్యాప్ ద్వారా ప్రతిపాదిత రహదారి వివరాలను వివరించారు. ప్రాజెక్ట్ పనులు నిర్వహణలో అటవీ ప్రాంతానికి సంబందించి అటవీశాఖ అనుమతులు, కాలువల నిర్మాణాలకు అవసరమైన జలవనరుల శాఖ అనుమతులను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అవసరం మేరకు సహకారం అందిస్తామని అన్నారు. రహదారి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ ప్రాజెక్ట్ ఇంచార్జి రాజశేఖర్ మాట్లాడుతూ 12 కిలో మీటర్ల మేర ఇప్పటికే పనులు ప్రారంభించామన్నారు. మిగిలిన మొత్తానికి పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో రహదారి ప్రక్కన వివిధ వసతులు రానున్నాయని ఆయన పేర్కొన్నారు. భారత్ మాల పరియోజన క్రింద జాతీయ రహదారి 130 సిడి గా రహదారిని నిర్మించడం జరుగుతోందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో కన్సల్టింగ్ టీమ్ లీడర్ జి.పి.మద్దిలేటి, తాసిల్దార్ ఎమ్.రాజశేఖర్, ఎం పి డి ఓ జే.ఉమామహేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.రామచంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

# దేవుని పేరిట దందానా ?



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక పారిశ్రామిక వాడలో దేవుని పేరిట దందా చేయడం షరా మామూలు అయిపోయింది. వినాయక చవితి ఉత్సవాలు ఇక్కడ ఏటా ఎంతో ఆర్భాటంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ లోని ఖైరతాబాద్ వినాయకుడే విగ్రహాన్ని మించి ఇక్కడ ప్రతిమను ఏర్పాటు చేయడం పదేళ్లుగా ఆనవాయితీగా వస్తుంది. ఇదంతా ఆధ్యాత్మికంగా బయటికి కనిపించిన లోలోపల కొంత మంది పెద్దల దందా సాగించుకోవడానికి ఆదాయం తెచ్చుకోవడానికి మాతమాత్రమే పనికొస్తుందని పలువురు ఆరోపణ. ఈ ఏడాది కూడా లంకావరి గ్రౌండ్లో అతిపెద్ద వినాయకుడి విగ్రహం ఏర్పాటుకు సన్నాహాలు జరిగిపోయాయి. అయితే మంచిదే కదా అనుకుంటే పొరపాటే. ఇది భక్తి భావన కోసం లేదా పారిశ్రామిక వాడలో ఆధ్యాత్మిక భావన పెంచేందుకు జరగడం లేదు. కొంతమంది నాయకులు నిర్వాహకులు అధిక ఆదాయం సమకూర్చుకోవడం కోసం అధికార పార్టీ పెద్దలు , వై వి సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్నాథ్ వంటి పెద్దల పేర్లు చెప్పి, వారికి చెడ్డ పేరు తెచ్చేలా ఇటువంటి కార్యకలాపాలు చేస్తున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు. వినాయక విగ్రహం ఏర్పాటుకు ప్రతి చోట మాదిరిగానే వీరు చందాలు వసూలు చేస్తారు. అంతేనా అక్కడికి వచ్చే భక్తులు విడిచి చెప్పులు దగ్గర నుంచి స్వామి వారి దగ్గర తీసుకునే ఫోటోలు వరకు అంతా కమర్షియల్ అయిపోయింది. చెప్పులు పెట్టుకునేందుకు ఏర్పాటు చేసే స్టాల్ నిర్వాహకుడే ఇక్కడ వారికి వేళల్లో ముట్ట చెబుతాడు అంటే ఆశ్చర్యపోనక్కరలేదు. గ్రౌండ్ మొత్తం ఏర్పాటు చేసే స్టాల్స్ అన్ని కూడా వ్యాపారమే. స్టాల్ ఒక్కంటికి 30 వేల రూపాయలు అద్దె, 50,000 అడ్వాన్సు గా నిర్వాహకులకు మొట్ట చెప్పాలని పలువురు ఇచ్చిన సమాచారం. వారు ఎక్కడ విగ్రహం ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులకు సొమ్ములు చెల్లించాల్సిందే. అదికూడా అధిక మొత్తలు. ఇక పక్కనే ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు కూడా సన్నాహాలు జరిగాయి. వారిని కూడా ఇదే తంతు. ఇలా ఒకవైపు రెండు వైపులా కాదు అన్ని వైపుల నుంచి ఆదాయం సమకూర్చుకోవడమే లక్ష్యంగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలుస్తుంది. దీనికి కొన్ని శాఖల అధికారులు పోలీసులు కూడా వత్తాసు పలుకుతున్నారా .. అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎంతైనా రాజకీయ నాయకుల ప్రోద్బలం కూడా ఉంటుంది. అందరూ కలిసి వినాయకుడి కోసం వచ్చే భక్తుల జేబులు చిల్లులు పెట్టడమే లక్ష్యంగా చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ వీధుల్లోనూ చిన్నారులు యువకులు ఏర్పాటు చేసే వినాయక చవితి మండపాలకు ఇది పూర్తిగా భిన్నంగా ఉంటుంది.

## నిర్మాణ పనులు వేగవంతం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రగతిని వేగవంతం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పాలక మండలి సమావేశ మందిరంలో ఏయూ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష జరిపారు. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్మిస్తున్న ఇంక్యుబేషన్ సెంటర్, ఐఓటి సెంటర్, ఆర్ట్స్ కళాశాల పరిధిలోని నిర్మిస్తున్న ఏయూసిబ్ భవనం, సైన్స్ కళాశాల పరిధిలో నిర్మిస్తున్న రీసెర్చ్ లాబరేటరీల ప్రగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. భవనాల నిర్మాణం పూర్తిచేసి వినియోగంలోనికి తీసుకురావడానికి పట్టే సమయం తదితర అంశాలపై అధికారులతో కలసి చర్చించారు. చివరి దశలో ఉన్న భవనాలలో అంతర్గత పనులు, లైటింట్,తుదిమెరుగులు దిద్దడం తదితర అంశాలపు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ వర్క్స్ డీన్ ఆచార్య వజీర్ మహ్మద్, ఎలక్ట్రివర్క్స్ డీన్ ఆచార్య పి.మల్లికార్జున రావు, ఆర్కిటెక్ట్ భీమేష్, ఇంజనీర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గరుగుబిల్లికి నీటి సరఫరా జరుగుతోంది

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** రబ్బరు డ్యాం ద్వారా జంఝావతి ప్రతిపాదిత ఆయకట్టుకు నిరంతరాయంగా నీటి సరఫరా జరుగుచున్నదని కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్. జగదీశ్వర రావు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. గరుగుబిల్లికి సాగు నీరేది? అనే శీర్షికన ఒక పత్రికలో వచ్చిన వార్తపై కార్యనిర్వాహక ఇంజినీర్ వివరణ ఇచ్చారు. జంఝావతి కాలువల ద్వారా పూర్తి స్థాయిలో సాగు నీరు అందించటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జంఝావతి ప్రాజెక్ట్ లోలెవెల్ కాలువ యొక్క 211 డిస్ట్రిబ్యూటరీ ద్వారా గరుగుబిల్లి గ్రామానికి నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. గరుగుబిల్లి గ్రామం 21ఎల్ డిస్ట్రిబ్యూటరీ చిట్టచివరి జంఝావతి ప్రతిపాదిత ఆయకట్టులో ఉందని, ప్రతి సంవత్సరం 21ఎల్ డిస్ట్రిబ్యూటరీ ద్వారా గరుగుబిల్లి గ్రామానికి నీటిని సరఫరా చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంవత్సరం భారీ వర్షాలు కారణంగా ఒడిస్సా నదీ తీర ప్రాంతాల నుండి బురద నీరు తరుచుగా రావడం జరుగుతోందని, దీని వలన రబ్బరు డ్యాం ఎత్తడం వలన రబ్బరు డ్యాం ఆపరేట్ చేసే మోటార్స్ పాడయ్యే అవకాశం ఉందని, లింక్ కెనాల్ లో పూడికలు పేరుకుపోతాయని ఆయన చెప్పారు. అందువలన గత కొన్ని రోజుల నుండి రబ్బరు డ్యాంను పూర్తి స్థాయిలో ఉపయోగించుటం లేదని, అటువంటి సమయంలో పూర్తి స్థాయిలో కాలువలకు నీరు సరఫరా చేయుటకు ఇబ్బందులు కలిగాయని ఆయన వివరించారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.